GOLKONDA PATRIKA
Hyderabad - Dn.

సంపుటి 9 ... సంచిక 235
పేజీలు 6 ... వెల 0-1-6
హైద్రాబాద్ ... ఆదివారం
23—9—1956

తెలంగాణా జాతీయ దిన పత్రిక

Estd 1925 RegH

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి ఎం.ఏ.

కుష్ఠు & బొల్లి
మా ఔషధములు ఇండియాలో నేగాక సింహళము, బర్మా, టాంగనీక (ఆఫ్రికా) మార్నగోవ తదితర దేశములందు ప్రఖ్యాతి గాంచినవి. పేలాది రోగుల నుద్ధరించిన దేశీయ మొదటి కంపెనీ నలహా, కేట్లాగు ఉచితము.
రెడ్డి అండ్ కో; (రిజిస్టర్డు) స్థాపితము: 1920
బ్రాంచి ఆఫీసు 3560 కింగ్సవే నికింబ్రాబాదు.
H. O. గోపాలపురం, (పయా) తణుకు తూ. గోదావరి (జిల్లా)

ఉద్యోగుల నిర్ణయంలో తెలంగాణకు అన్యాయమే జరిగింది

తెలంగాణ నాయకుల్లో విభేదాలు లేవు

ఇటీవలి వదంతుల్ని ఖండిస్తూ శ్రీ రంగారెడ్డిగారి ప్రకటన

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

హైద్రాబాద్ రాష్ట్రమందు ప్రత్యేక తెలంగాణా ఉద్యమాన్ని నిర్వహించిన నాయకులమధ్య ప్రస్తుతం ఏలాంటి విభేదాలు ఏర్పడ్డాయని వెలువడిన వార్తలు నిరాధారాలనీ అవన్నీ వదంతులు మాత్రమే ననీ రెవెన్యూమంత్రి శ్రీ కె. వి. రంగారెడ్డిగారు తెలియజేశారు.

(ఎ.ఎన్.ఎస్)

తెలంగాణ విద్యార్థి సుహృద్భావ సంఘం

ఆంధ్రలో పర్యటనకు నేడే ప్రయాణం

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

తడిసేను మండి సభ్యులు గల తెలంగాణ విద్యార్థి సుహృద్భావ సంఘం ఒక అదివారంగాడు (నేడు) బయలుదేరి ఆంధ్ర ప్రాంతాల్లో పర్యటనకు వెళ్తున్నది. తెలంగాణా-ఆంధ్ర విద్యార్థులమధ్య సమైక్యతా సహకారాల సాధనకు యీ సంఘం పడరోజులపాటు ఆంధ్రలో పర్యటిస్తుంది.

ఈ సుహృద్భావసంఘం పర్యటనకు మూలకార్యకర్తలు శ్రీయుతులు పి. సీతారాములరెడ్డి, వి. పురుషోత్తమరెడ్డి, కె. రామకృష్ణారెడ్డిగార్లు.

(ఎ.ఎన్-ఎస్)

పి.సి.సి. కార్యవర్గ సమావేశం

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

హైద్రాబాద్ ప్రదేశ్ కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం గాంధీ భవన్‌లో అక్టోబరు 5 ఉదయం 9 గంటలకు జరుగుతుంది.

డి.సి.సి.ల అధ్యక్ష కార్యదర్శులు అక్టోబరు 7 వ తేదీ సాయంత్రం 5 గంటలకు సమావేశమౌతారు.

మనవిజ్ఞానం మూడు భాషల్లో ముడిపడాలి

పోరంకి హిందీ ఉత్సవంలో ప్రసంగాలు

పోరంకి, సెప్టెంబర్ 22

గత గురువారము సాయంకాలము కృష్ణా జిల్లా పోరంకి గ్రామంలో శ్రీ పోట్టి శంకర వెంకటేశ్వరరావుగారి అధ్యక్షతనఆంధ్రరాష్ట్రహిందీప్రచార సంఘ కార్యదర్శి, శ్రీ ఉన్నవ రాజగోపాలకృష్ణయ్యగారు హిందీవిద్యాలయ భవనమునకు మూతన హిందీ తరగతులకు ప్రారంభోత్సవము చేసిరి. ప్రథమమున ఆంధ్ర రాష్ట్ర హిందీ ప్రచార సంఘ జనరల్ మేనేజరు శ్రీ దళిక సూర్య ప్రకాశరావుగారు జాతీయ జెండా వెగురవేసిరి. హిందీ ప్రచారకులైన శ్రీ అరెకపూడి రాఘవేంద్రరావుగారు స్వాగతము చెప్పిరి. శ్రీ రాజగోపాలకృష్ణయ్యగారు భగవంతునియందు మహాభక్తులకు ఉండే భక్తిశ్రద్ధల వలెనే మనజాతీయ జాండాయందు భక్తి విశ్వాసములనుంచి ఆదరించవలెనని నుడిపిరి. మన దేశములో హిందీకి కలిగిన గౌరవమును స్థానమును వివరించుచు గ్రామాన్నత్యమునకు దేశైక్యతకుఉపయోగించు జాతీయ భాషను నేర్చుకొని సమాజాభ్యుదయమునకు తోడ్పడవలెనని కోరిరి. శ్రీ రాఘవేంద్రరావుగారు సభ్యులైన హిందీ ప్రచారకులనియమించి అనేక స్థలములలో పనిచేసినారనియు వారు లభించుట గ్రామస్థుల అదృష్టమని చెప్పిరి. శ్రీసూర్యప్రకాశరావుగారు జండా గొప్పతనమును వివరించుచూ దాని ని అన్ని విధముల కాపాడవలెనని కోరిరి. ఇంగ్లీషు భాష వ్యామోహములో పడి మనము విద్యయొక్క ప్రయోజనములైన సమైక్యత, సేవాభావము, మొదలగుగుణములనుమరచుచున్నామనియు హైస్కూళ్ళను వదిలివోట పెట్టించుకొని బిడ్డలకు స్వభావ స్వతంత్రవృత్తి నేర్పలేక పోతున్నామనియు ఇట్టికొరతను తీర్చుటకు ఈ విద్యాలయము చాల అవసరమైనదని నుడువుచూ భారత రామాయణములలో నుండే మన ఉత్కృష్ట గుణగణములనువర్ణించి వాటిని బిడ్డలకు నేర్పుట అవసరమనియు, అందుకు తెలుగు, హిందీ, సంస్కృతములు తగిన భాషలని వివరించిరి. మధ్యాంధ్రమండల హిందీ ఆర్గనైజరు శ్రీగోళనాద్యాచార్యులు గారు హిందీ తెలుగు సంస్కృతములు నేర్వవలెనని చెప్పిరి. శ్రీ కాతి సేనికొండయ్యగారి ధన్యవాదములతో సభ ముగిసినది.

శ్రీ బి. ఆర్. సేన్ ఢిల్లీరాక

రోమ్, సెప్టెంబర్ 22

జపాన్‌లోగల భారత అంబాసిడర్, శ్రీ బి. ఆర్. సేన్ మిత్రరాజ్యసమితి సంస్థయగు "ఆహార, వ్యవసాయ సంస్థ"కు డైరెక్టరు - జనరల్‌గా ఎన్నికైనారు. వీరు నేడే ఇక్కడినుండి విమానంలో బయలుదేరి ఢిల్లీకి వస్తున్నారు.

తడిసినా వెలిగే అగ్గిపెట్టెలు

కాంటన్‌లో తయ్యారీ

హాంగ్ కాంగ్, సెప్టెంబర్ 22

వర్షంలో తడిసి పోయినా, తీవ్రమైన యీదురు గాలివీచినా కూడా, గీచినప్పుడు అంటుకొనే అగ్గిపెట్టెలను కాంటన్ నగరంలో భారీఎత్తున తయారుచేస్తున్నారు.

ఈ అగ్గిపెట్టెల్ని నీటనానబడినతర్వాత కూడా ఆరుల్లలతో నిప్పు రేయవచ్చునట.

పి. సి. సి. అధ్యక్షులు శ్రీ జె.వి. నర్సింగరావుగారు కామారెడ్డి వెళ్ళారు. ఆయన తిరిగి 24 వ తేదీన నగరానికి వస్తారు.

పాకిస్థాన్ ముస్లిం నాయకుల ప్రవర్తన

శ్రీ ఎం. ఏ. రషీద్ నిరసన

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

మధ్యప్రదేశ నాయకుడు ప్రధాని నెహ్రూ దిష్టిబొమ్మను తయారుచేసి కరాచీలో తనలపెట్టించడం పాకిస్థాన్ ముస్లిం నాయకుల ప్రతిష్ఠకు తగినపద్ధతి కాదని ఐ. ఎన్. టి. యు. సి. రాష్ట్రశాఖ ఉపాధ్యక్షుడు మున్సిపల్ కార్పొరేటర్ అగు శ్రీ ఎం. ఏ. రషీద్ నడొక ప్రకటన చేశారు.

"జతప్రవక్తలు" గ్రంథాన్ని గురించిన ఉద్యమాన్ని అనవసరప్రస్తావించి ముస్లిములే కాదు ఏకుతనాయకులైనా తమ మతాన్ని దూషిస్తే ఊర్వలేరని మన ప్రధాని నెహ్రూగారు, యు. పి. గవర్నర్ శ్రీ మున్షీ యిరువురూ పుస్తకంప్రచురించబడినందుకు విచారం తెలిపినందున పుస్తకం నిషేధించ బడినందున ఇకయిందు కాందోళన అనవసరమనీ అన్నారు.

పాకిస్థాన్ నాయకులు జెహాద్ నినాదమిస్తూ యీవిషయంలో జోక్యం కల్పించుకోడాన్ని ఆయన నిరసించారు.

కోర్టువద్ద రోడ్డుకు గండి

నగరంలో అధిక వర్షాలవల్ల

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

గత రాత్రి కుండపోతగా కురిసిన వర్షంవల్ల నగరంలో అనేకచోట్లవల్లపు ప్రాంతాలు జలమయమయ్యాయని తెలుస్తున్నది.

ప్రకాశగిర్జీ కోఠీ ముందున్న సిమెంటు రోడ్డు ఈ వర్షాఘాతంవల్ల మోరీభాగంకొట్టుకుపోయి గతరాత్రి విచ్ఛి కూలిపోయింది. ఒక ఆర్.టి.డి. బస్సు అటునుండి వెళ్ళిన తర్వాత యీ ప్రమాదం జరిగింది. వెంటనే ట్రాఫిక్ పోలీసు జాగ్రత్త తీసుకొని రోడ్డు ఇందు చేశారు. మున్సిపల్ ఇంజనీర్లుకూడా వచ్చి మరమ్మతులు చేస్తున్నారు. ఈలోగా బస్సులు మోజాంజాహీ మార్కెట్ మీదుగా నడుస్తున్నాయి.

నిజామాబాద్‌లో 2 అంగుళాలు, ఖమ్మంగాబాద్‌లో అంగుళం, బిదర్‌లో అంగుళన్నర నిన్నవర్షాలుపడ్డట్లు కూడా తెలిసింది.

కాసుకు కొరగాకుండా ఏర్పాటైన "కాసు"

ఢిల్లీవర్గాల భావన: లండన్ పత్రికల నిరాశ

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 22

లండన్‌లో నిన్నముగిసిన రెండో సూయజ్ సమావేశం ఏమిసాధించిందో అర్థంకావడంలేదని న్యూఢిల్లీవర్గాల వారు వ్యాఖ్యానించారు. బ్రిటిష్ పత్రికలుకూడా లండన్ సభలో ఏర్పాటుచేయబడిన "కాసు" కాసుకుకూడా కొరకాదని తీవ్రంగా విమర్శించాయి.

నేడు భారతప్రభుత్వ మంత్రిమండలి సమావేశమై సూయజ్ సమస్యను చర్చించింది.

కాలువవాడకందార్లకే కాసు స్థాపించిన సంస్థనుగురించి స్పష్టమైన అభిప్రాయాలు ఉన్నట్లు కనిపించలేదని తీర్మానాన్ని పరిశీలించిన ప్రముఖులంటున్నారు. అయినా మళ్లీ సంప్రదింపులకు అవకాశం కల్పించబడినందుకు ఢిల్లీవర్గాలు సంతసాన్ని వెల్లడించాయి. కాసుస్ సభలో యీరోజు ఇక సంప్రదింపు లేలేవన్నట్లు మాట్లాడిన తర్వాత ప్రధానినెహ్రూ ఆవరణంగాన్ని విమర్శించారు. బహుశా దానిఫలితంగానే కావచ్చు 'కాసు' విర్చాటు ఈజిప్టుతో సహకారాన్ని అభ్యర్థిస్తూ బిరిగిడదని వీరంటున్నారు-

బహుశా జ్ఞానమితికి యీనమన్య ఏదైనా లాభదాయకమనుకుంటే నివేదించాలని లండన్ తీర్మానంలో ఉన్నందున సూయజ్‌ను కాయకాట్ చేయకూడదని పాశ్చాత్య రాజ్యాలు గుర్తించినందున ఢిల్లీ వర్గాలు ఇంచుక ఆశాభావంచూపించాయి, అయినా ఓడ రేవుపగూర్చు మళ్ళీ ఒకసమస్య కాగలదనికూడ వీరు భావిస్తున్నారు.

బ్రిటిష్ పత్రికల విమర్శ

రెండో సూయజ్ సమావేశాన్ని గురించి దాని తీర్మానాన్నిగురించి నేడు బ్రిటిష్ పత్రికలన్నీ పూర్తి నిరాశను వెల్లడించాయి. ప్రభుత్వ విధానాన్ని బలపరచిన దక్షిణ పక్ష పత్రికలు యీతీర్మానం కాసుకు కూడా కొరగాదన్నాయి. డెయిలీ మెయిల్, దిటైమ్స్, డెయిలీఎక్స్‌ప్రెస్ మున్నగు పత్రికలు తమసంపాదకీయాలలో 'కాసు' నిర్వహణ పట్ల అసమాధానాన్ని వ్యక్తపరిచాయి.

రాకెట్‌ను నడిపే స్వతశ్చలన యంత్రం

మిన్నియాపోలిస్, సెప్టెంబర్ 22

నకిలీ చంద్రగ్రహాన్ని విశ్వాంతరాళంలోనికి పంపించడానికి స్వతశ్చలన వైమానిక యంత్రాన్ని, (ఆటోమాటిక్ పైలట్) మిన్నియాపోలిస్-హనీవెల్ రెగ్యులేటర్ కంపెనీవారు మొట్టమొదటిసారిగా తయారు చేశారు. ఈ నకిలీ చంద్రగ్రహాన్ని విశ్వాంతరాళంలోనికి పంపించడం, అంతర్జాతీయ భౌతిక భూగోళ సంవత్సరంలో అమెరికా అమలుజరిపే కార్యక్రమంలో ఒక భాగం. రాకెట్లు పైకి ఎగురుతూవుంటే ఈవైమానిక యంత్రం గురిపెట్టి భూమి ఉపరితలానికి సమాంతరంగా గ్రహ మార్గం వైపుకు క్రమంగా వంగుతుంది. రాకెట్ తనకు నిర్దేశించబడిన మార్గాన వుండేట్లు అక్కడి వైమానిక యంత్రంలోని జైరాస్కోప్‌లు సర్దుబాటు అవుతాయి.

అక్టోబరు 2 నుండి 'భూదానము' అను తెలుగు పక్షపత్రికను శ్రీ ఆర్.వి. రామలింగారెడ్డిగారి సంపాదకత్వాన వెలువరించడానికి సర్వోదయసాహిత్య ప్రచారసమితి నిశ్చయించింది. దీనిలో ఆంజనేయశర్మ 'సురభిశేషశర్మ' వి. నాగేశ్వరరావు, లవణంగార్లు సంపాదకవర్గంలో పని చేస్తారు- కార్యాలయంగాంధీనగర్. వాసుదేవరావు. 3.

కేంద్రం సానుభూతి ప్రదంగ ఈవిషయం ఆలోచించాలని విజ్ఞప్తి

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

ఆంధ్ర-తెలంగాణ మంత్రులు సమావేశమై చర్చలు జరిపి అంగీకరించిన ఆంధ్రప్రదేశ్ ప్రధానోద్యోగులజాబితాను చూసి పలువురు తెలంగాణ ప్రముఖులు ఆశ్చర్యంవెల్లడిస్తున్నారు. ఇదివరకు విశాలాంధ్రను బలపరిచినవారు కూడా యీ ఉద్యోగుల ఎంపిక విషయంలో తెలంగాణకు సరైన ప్రాతినిధ్యం లభించలేదన్న అభిప్రాయమే వెలిబుచ్చారు.

ఈసందర్భంలో నేడు డెమోక్రాటిక్ పీపుల్స్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఖుర్షీద్‌హుస్సేన్ ఒక ప్రకటనచేస్తూ ఇలావివరించారు:

"ఆంధ్రప్రదేశ్‌లో వివిధశాఖలకు కార్యదర్శులుగా శాఖాధిపతులుగా ఎన్నికైనవారి జాబితాచూస్తే ఆంధ్రకే అనుకూలంగా ఉన్నట్లుకనిపిస్తున్నది. తెలంగాణ ప్రజానీకం ఎదిరిస్తున్న రోజులలోనే నేను విశాలాంధ్రవాదిని. ఈనాడుకూడా నేను విశాలాంధ్రవాదినే. తెలంగాణ ప్రజలు జాతిశ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని తమ ఉద్యమాన్ని త్యాగంచేశారు, అంతమాత్రాన ఆంధ్రప్రదేశ్‌లో వారికినిమ్నస్థానం ఇవ్వడం తగదు. చీఫ్‌జస్టిస్, చీఫ్ సెక్రటరీ, అనేకశాఖల కార్యదర్శులు, అధిపతులు పలువురు ఆంధ్ర ఉద్యోగులే ఎన్నికయ్యారు. రూపపల్లెత్తుటమాట అవలేదు. కాని ఐ-జి-పి-గా శ్రీ మోనప్ప ఇక్కడికి పస్తారన్నవార్త నిరాశాజనకం కాకతిప్పదు. 1952 నవంబరు కాల్పులకు ప్రజలు మరువలేదు. వారద్వేషించారు. వెనుకటి చరిత్ర చూసుకున్నప్పుడు ఐ-జి-పి- నియామకం పటమైనది కాదనిపిస్తుంది- తెలంగాణ ప్రతినిధులు ఉద్యోగులుగా సరైనవారినిఎంపికచేయడంలో కృతకృత్యులు కాలేదనుకుంటాను- ఈవిషయంలో కేంద్రం కొంగ సానుభూతిప్రదంగా ఆలోచించి తెలంగాణప్రాంత ఉద్యోగులకు న్యాయం కలిగించాలని కోరుతున్నాను.

(ఎ.ఎన్-ఎస్)

"వంటింట్లో విప్లవాలు"

కలకత్తా, సెప్టెంబర్ 22

తినుబండారాల ధరలన్నీ పెరిగిపోయి "వంటింట్లో విప్లవాలు" బయలు దేరుతున్నందున యీ పరిస్థితిని తొలగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనందుకు నిరసిస్తూ యీవేళ కలకత్తాలోని గృహిణులంతా సమావేశమై 25 వ తేదీన ఉపవాసం ఉండదలిచారు.

ప్రభుత్వం తక్షణమేధరలు తగ్గేట్లు చర్యలు కైకొనాలని కోరుతూగృహిణులు, మహిళా సంస్థల ప్రతినిధులు నేడు తీర్మానించారు.

సెప్టెంబరు 25 నన ట్రేడ్ యూనియన్లు ధరల విషయంలోనే సమ్మె చేయబోతున్నాయి.

ఆర్.టి.డి.లో అవినీతికి కండక్టరుమాత్రమే కారణం కారు

ఒక ఉద్యోగుల యూనియన్ ప్రతినిధి వివరణ

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

తొలగించబడిన ఆర్. టి. డి. కండక్టర్లు, డ్రయివర్ల కేసులను పునరాలోచించవలసిందిగా కోరుతూ ఈ రాత్రి శ్రీయుతులు కె. రామలుల్లు (ఎం-ఎల్-ఎ), ఎం. రామిరెడ్డి (ఎం-ఎల్-ఎ), ఎన్. సత్యనారాయణరెడ్డిగార్లు ముఖ్యమంత్రి రామకృష్ణారావుగారినికలిసి మాట్లాడారు. ఆయన అనాసక్తంతో ఉండి కూడా వీరుచెప్పినదంతావిని మంత్రి నగరానికి వచ్చినవెంటనే యీవిషయమై ఆయనతో మాట్లాడుతానన్నారు. శ్రీ వెంకటేశం (ఎం-ఎల్-ఎ) నిరశనదీక్షను విరమించేట్లు చూడాల్సిందిగా కూడా ఆయన కోరారు.

నిన్న హైద్రాబాద్ ప్రభుత్వం కండక్టర్లకేసులనుమాత్రమే విచారించి యే వారిని తొలగించామని ప్రభుత్వ విధానాన్ని వివరించుతూ కావించిన ప్రకటనపై వ్యాఖ్యానిస్తూ శ్రీ కె. వెంకటేశం తనదీక్ష అవినీతి పోషకులకు ఉన్నదనడం అభూతకల్పన అన్నారు. అధికార అనధికారులతోకూడిన ఒక న్యాయసంఘాన్ని వేసి కండక్టర్లు, డ్రయివర్ల కేసుల్ని పునర్విచారించాలని ఆయనకోరారు.

ఆర్-టి డి. ఉద్యోగుల యూనియన్ ప్రతినిధి ఒకరు ప్రభుత్వప్రకటనపై వ్యాఖ్యానంచేస్తూ ఆర్. టి. డి. లో అవినీతిఉన్నమాట బహిరంగరహస్యమేననీ ఇందుకు కండక్టర్లే కారణమనడం సత్యదూరమనీ అనేకతరాలుగా శాఖలో ఉన్న అవినీతికి దాన్ని నిరోధించడానికి ప్రభుత్వం తీసుకొనే దర్యాప్తుల్లోని లోపమే కారణమని అన్నారు. కండక్టర్లే ప్రభుత్వశాఖానాను కొల్లగొడుతున్నారని దోషముంటా వారి పెత్తి నేరుద్దరం అన్యాయమని ఆయన పేర్కొన్నారు. ప్రజలుకూడాతమ టికెట్లు తీసుకోడంలో శ్రద్ధచూపడం లేదంటూ ఆప్రతినిధి తొలగించబడిన వారిసేవల్ని పునర్విచారించాలని కోరారు.

సాగర గర్భంలో దాగిన నగరం

మాస్కో, సెప్టెంబర్ 22

నుఖుమీ అఖాతంలోని నల్లసముద్రం అట్టడుగున 2500 సంవత్సరాలనాటి ఒక గ్రీకు నగరాన్ని సోవియట్ శాస్త్రజ్ఞులు కనుగొన్నారు. ఇరువురు సోవియట్ ప్రముఖులు చేపలు పట్టేందుకు కులాసాగా డైవింగ్ సూట్లతో నల్లసముద్రం అడుగుకు పోగా అక్కడ వారికి గ్రీకు ఉడుపుల్లో ఉన్న ఒక సుందరి విగ్రహం కెక్కి ఉన్న శాలువాయి కనిపించడంతో పరిశోధన ప్రారంభమైంది.

మీనన్ లండన్ ప్రయాణం

సూయజ్ పరిష్కారానికి ఆయనపాత్ర

ప్రశంసనీయమైనదనిబ్రిటన్ పత్రికల వ్యాఖ్య

కైరో, సెప్టెంబర్ 12

భారతప్రభుత్వ మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ యీవేళ లండన్‌కు విమానంలో బయలుదేరి వెళ్ళారు- ఆయన లండన్‌లో బ్రిటిష్ ప్రధాని యీడెన్, విదేశాంగమంత్రి లాయిడ్‌లతో సూయజ్ పరిష్కారానికి చర్చలు జరుపుతారు. గత రెండినాలుగా మీనన్ ఈజిప్టు అధ్యక్షునితో మంతనాలు కావించారు.

శ్రీ మీనన్ నేడు లండన్‌కు బయలుదేరేముందు యీజిప్టు విదేశాంగమంత్రి మహ్మద్ ఫౌజీ, కైరో రాయబారి డా॥ హెర్బర్ట్ బార్నస్ ఎంగర్టన్, అరబ్‌లీగ్ డిప్యూటీసెక్రటరీ జనరల్ అహ్మద్ ఎల్‌సుకారీలను కలిశారు.

విమానాశ్రయంలో ఆయనలండన్ తీర్మానాన్ని గురించిగాని, తన పథకంపైగాని, బుల్గానిన్ సూచనలనుగురించిగాని ఏమీ వ్యాఖ్యానించ లేదు. లండన్‌నుండి ఆయన వాషింగ్టన్ వెళ్ళే విషయం తేల్చుకోలేదనీ ఢిల్లీ వెళ్ళేముందు కైరో వస్తానని అన్నారు. ఈ రాత్రి ఆయన పారిస్‌లో ఉంటారు.

నాసిర్ ప్రయాణం

షాదీ అరేబియా రాజు సౌద్, అధ్యక్షుడు సుప్రీమ్ పార్టీలతో సమాలోచనలనిమిత్తం ఈజిప్టు అధ్యక్షుడు నాసిర్ యీవేళ పాడి అరేబియాకు వెళ్ళాడు. అరబ్ అగ్రరాజ్యతయం గతమార్చిలో కైరోలో సమావేశమైనతర్వాత ఇది రెండోసారిగా కలుస్తున్నారు. నెహ్రూ కూడా రియాద్‌లో సోమవారం సాయంత్రం వీరి చర్చలకు హాజరవుతారు. సిరియా అధ్యక్షుడు, విదేశాంగమంత్రి సాలాబట్టర్ తదితర ప్రధానాధికారులు కూడ నేడు రియాద్‌కు బయలుదేరారు.

లండన్ పత్రికా లోకం నేటి ఉదయం శ్రీ వి- కె- కృష్ణమీనన్ కైరోనుండి లేవు అగమన కారణంగా అమిత కుతూహలాన్ని వ్యక్తపరచింది.

ప్రస్తుతం ఇక్కడ జరుగుతున్న 18 రాజ్యాల సమావేశ సారాంశాన్ననుసరించి సూయజ్ కాలువ వాడకం దార్ల సంఘ యాజమాన్యానికి ఈజిప్టు ప్రభుత్వం చేయాలనియగలదని, శ్రీకృష్ణమీనన్ తద్విషయంలో సమాలోచించ గలరని ఇక్కడి ప్రభుత్వ పక్ష పత్రికలన్నీ ఆశావాదంతో వ్యాఖ్యానించినవి.

"ఫైనాన్షియల్ టైమ్స్" వ్యాఖ్యానిస్తూ కైరో రాజకీయ వర్గాలనుండి సమరస భావాన్ని శ్రీకృష్ణమీనన్ తమ వెంట తేగలరనీ, ఏదో ఒక రాజీ మార్గాన్ని సూయజ్ విషయంలో ప్రతిపాదించగలరనీ పేర్కొంది. "కైరోలో ఉన్న కన్జర్ వేటివ్, "డెయిలీ ఎక్స్‌ప్రెస్" విలేఖరి వ్రాస్తూ, శ్రీమీనన్ ప్రస్తుతం పాశ్చాత్య రాజ్యాలకు విరోధ ఆయుధంగా ఉన్న ఆర్థిక నిగ్రహంధన విధానాన్ని త్యజించవలసిందిగా అభ్యర్థించగలరని పేర్కొన్నాడు. శ్రీమీనన్ కర్నల్ నాసర్ పక్షాన నర్ ఆంధోనీ ఈడెన్‌తోనూ, సెల్విన్‌లాయిడ్‌తోను సంప్రదించి రాజీమార్గాన్ని ప్రతిపాదించడానికి ప్రయత్నించగలరని అధికారవర్గాల కాంగ్రెస్ అధ్యక్షులు జయనారాయణ వ్యాస్, మునుపటి విదేశీలాల్ భార్గవ హాజరయినారు.

రెండు రాష్ట్రాల సెక్రటరీయట్ లు సంవీలనం చేయబడవలెనని ఉభయ రాష్ట్రాల చీఫ్ సెక్రటరీలు నిర్ణయించారు.

ముఖ్యమంత్రికి బెదరింపు అరుణ లేఖ

సింగపూర్, సెప్టెంబర్ 20

సింగపూర్ ముఖ్యమంత్రి యగు శ్రీ లిమ్ ఇవ్ హాక్ తమ ప్రభుత్వ వైఖరి మార్చుకొనక పోయినట్లయితే చంపివేస్తామని కమ్యూనిస్టుపార్టీ బెదిరిస్తూ ఒక లేఖ వ్రాసింది.

ఈలేఖనులయాహాంగలజోలోని పట్టణంనుండి వ్రాయబడినట్టు తెలుస్తోంది. ఆ లేఖలో ఇలా ఉంది,

"దయచేసి ప్రభుత్వ జైళ్ళలో మగ్గిస్తున్న అమాయక కామ్రేడులను విడుదల చేయండి. లేదా, మీకు కుక్కచావుకు కాచి యుండండి".

జైళ్ళనుండి యీ విషయంలో కొంత మంది విద్యార్థులు కమ్యూనిస్టు పార్టీకి పై విషయంలో సహకరించడానికి ఇక్కడికి ఓడుకుకిదొట్లు అనుమానింపబడు చున్నది.

ఉదా. "డెయిలీమెయిల్" కూడ రాజీమార్గ ప్రతిపాదనపైతే మొగ్గు చూపిస్తూ వ్రాసింది. కల్నల్ జానర్ యీవారంలో చెప్పుకోతగ్గ శాంతి ప్రకటన ఏమీచేయలేదని 'డెయిలీ మెయిల్' విలేఖరి వ్రాస్తున్నాడు. లండన్‌లో జరిగే 18 రాజ్యాల సమావేశం సమాప్తమైంది కాబట్టి శ్రీ మీనన్ సంప్రదించేందుకు తగిన అవకాశం లభించగలదని అధికార వర్గాల వ్యాఖ్యానం. బ్రిటిష్‌బ్రాడ్‌కాస్టింగ్ కార్పొరేషన్ (బి-బి-సి.) లో ప్రసంగిస్తూ వామపక్షనాయకుడు శ్రీ హేగ్‌గాట్స్ స్కెల్ పత్రికా విలేఖరులతో, భారత ప్రభుత్వం సూయజ్ సమస్యను శాంతియుతంగా పరిష్కరించడానికి దీక్షాబద్ధమయి యుండడం ప్రసంశనీయమగు విషయమని ఉద్ఘాటించారు.

హిందుస్థాన్ ఎయిర్‌క్రాఫ్టు ఫ్యాక్టరీ

విస్తృతీకరణ పథకం

బెంగుళూర్, సెప్టెంబర్ 22

హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జె. ఎమ్. శ్రీనగేశ్ రెండవ పంచవర్ష ప్రణాళికాంతంవరకు గన్నర్ జెట్ విరోధి ఇంజన్లు ఫైటర్ ఎయిర్ క్రాఫ్టులు ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తి చేయబడగలవని బహు ముఖంగా హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు ఫ్యాక్టరీ విస్తరింపబడగలదని తెలిపారు.

ఈ ఫ్యాక్టరీలో (1) ఎయిర్ క్రాఫ్టుల ఓవర్ హాలింగ్ (2) ఫైటర్ ఎయిర్ క్రాఫ్టుల తయారి (3) జెట్ విరోధి ఇంజన్లు (4) రైలు కోచీల ఉత్పత్తి జరుగగలదు. శ్రీ నగేశ్ ఫ్యాక్టరీ విస్తృతీకరణను గూర్చి ఇలా తెలిపారు. పునర్ నిర్మాణం తర్వాత ఇక్కడ ప్రత్యేకమైన పనులే తీసుకొనబడుతవి- కొచ్చిన్ మొదలగు ఇతర చోట్లనుండి కొన్ని కేంద్రములు విస్తరింపబడగలవు. విమాన దళాలు ఇండియన్ ఎయిర్‌లైన్స్ ఉపయోగానికై తేలికరకం ట్రాన్స్ పోర్టు విమానాలు కూడా తయారు చేయబడగలవు.

రైలు కోచీల నిర్మాణానికై అర్మన్ సంస్థతో ఒప్పందం చేసుకొనబడినది. స్టాండర్డ్ రకం రైలుఇంజన్లుమాత్రమే కాక ఎలక్ట్రిక్ మరియు డీజిల్ రైళ్ళు నిర్మించబడగలవు. మూడు విదేశ సంస్థలనుండి ఈ ఫ్యాక్టరీకి సాంకేతిక సహాయం లభిస్తుంది.

రాజస్థాన్ రాజధాని హైకోర్టు

సలహా నిర్ణయానికై ముఖ్యమంత్రుల సమావేశం

జైపూర్, సెప్టెంబరు 22

రాజస్థాన్ మరియు అజ్మీరు ముఖ్యమంత్రులు మోహన్‌లాల్ సుఖాడియా, హరిభాయ్ పాధ్యాయ నిన్న సాయంత్రం రెండు గంటల సేపు రాజస్థాన్ రాజధాని హైకోర్టు స్థల నిర్ణయము ఇతర అంశాల గూర్చి చర్చించారు. ఎట్టి నిర్ణయము వీరి సమావేశంలో తీసుకోబడలేదు. ఈ మాసాంతంలోగా మరొకమారు వీరు సమావేశమవుతారు.

రాజస్థాన్ ముఖ్యమంత్రి ఇంట జరిగిన ఈ సమావేశానికి రాజస్థాన్

ద్వితీయ పంచవర్ష ప్రణాళిక

విజయవంతం చేయాలని
శ్రీ తిరుమలరావుగారు

భోపాల్, సెప్టెంబర్ 17

ద్వితీయ పంచవర్ష ప్రణాళికను విజయవంతం చేయాలని ప్రజలు అందుకై తీవ్రకృషి చేయాలనిమధ్య ప్రదేశ్ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ తిరుమలరావుగారు స్థానిక పాలిటెక్నిక్ విద్యార్థుల సంఘమునకు పారితోషికోత్సవంచేస్తూ తెలిపారు.

శ్రీ రావుగారు నేడు ఎక్కువగా సాంకేతిక నిపుణులు కావలెననివిద్యార్థులు సాంకేతిక విద్యల అభ్యసించాలని సలహా ఇచ్చారు.

తొలగింపబడిన కండక్టర్లు, డ్రైవర్లు

హైదరాబాద్, సెప్టెం 22

సుమారు అసోసియేషన్ సుల్తాన్ బజార్ కార్యదర్శి జానీ వెంకటేశం ఒక ప్రకటనలో యిలా వ్రాస్తున్నారు; కండక్టర్ల తొలగింపు కేసులు రుజువైనందున ప్రభుత్వంపై బాధ్యత లేదని ప్రభుత్వం ప్రకటన చేసినందుకు నేను చాలా బాధపడుతున్నాను. ప్రతి కండక్టర్ కేసు పక్షపాతంతో దర్యాప్తుచేసి వారి జీవితాలను నాశనంచేసినారు. అందువల్ల ప్రభుత్వం వారి కేసులు తిరిగి దర్యాప్తుచేసి పనిలోనికి తీసుకోవలెను. అట్టి చర్య తీసుకొననియెడల నిరశన దీక్షలో గల జె- వెంకటేశం గారి బాధ్యత ప్రభుత్వంపైనే వుండగలదు.

డాక్టర్ ఎస్. ఎం. లుఖ్మాన్

నేటికి
నలుబై ఏండ్ల వెనుక
హైదరాబాద్ రాష్ట్రములో
ఏకండ్ల పరీక్షకుడు?
ఏకండ్ల అద్దములు చేయువాడు?
ఏ కార్మాగారము ఉండెను?
మరియు కండ్ల అద్దముల పరిశ్రమకును, నేత్రపరీక్షకును హైదరాబాద్ లో వునాదిఎవరు వేశారో మీకు బాగా తెలియును.
నేడు కూడా
కీ॥ శే॥ డాక్టర్
హెచ్. ఎం. సుల్తాన్
డి. ఒ. (కలకత్తా) వైద్యుడు, కండ్ల పరీక్షలు, కండ్ల జోళ్ళు సిద్ధముచేయువారి కుమారుడు
డా॥ఎస్.ఎం.లుఖ్మాన్
కండ్ల పరీక్షకులు, అద్దముల తయారుచేయువారు (ప్రత్యేక) సుమారు 22 సంవత్సరాల నుండి హయిదరాబాదు నగరములోను, జిల్లాలలోను ప్రజా సేవ చేయుచున్న విషయము అధికారులు ప్రజలు ఒప్పుకున్నారు. మీరుకూడా డాక్టరు గారిలో క్రింది పత్రాని సలహా తీసికోండి.
పత్రా:- మేనేజరు మోహం, మరియు కార్ఖా:-
జనతా ఆప్టిషియన్
కండ్ల పరీక్షకులు, ప్రత్యేక అద్దముల కట్టువారు న్యూ వసంతవిహార్ లాజ్ ఎదుట, నిజాంషాహి రోడ్డు, హయిదరాబాదు.

దుర్ముఖి సం॥ భాద్రపద బ॥తదియ
ఉ॥ 9-44 అశ్వి ఉ॥10-37
ఉ-వ- 6-28 మొ॥ 7-56రా-వ-
8-18 మొ9-55 వ.
సెప్టెంబరు 24 బ॥ చవితి
సోమవారము ఉ॥ 9-18భ-ఉ
10-50 రా-వ- 10-46మొ 12-22వ.

ఉద్రేకం

రజోగుణంవల్ల కలిగిన ఉద్రేకంతో సముద్రం అడుగునఉన్న వస్తువును పైకితీసి దానిని ముత్యమనును. దానికి చిల్లి పొడిచి, దానిని ధరించుటకు ముక్కులకు, చెవులకు రంధ్రాలను పొడిపించును. ఇదిమానవుడు చేస్తూఉండే పని.

—వినోబా.

గోలకొండ పత్రిక
ఫోన్ నెం. 3280
1956 సెప్టెంబర్ 23
ఆదివారము

గ్రంథాలయాల అభివృద్ధి

మనదేశములో గ్రంథాలయాలను స్థాపించి, అభివృద్ధి చేయుటకొరకై భారతప్రభుత్వము రెండవ పంచవర్ష ప్రణాళికలో ఒకకోటి నలుబది లక్షల రూపాయలు కేటాయించినది. రెండవ పంచవర్ష ప్రణాళికా కాలమున ప్రతిజిల్లాకు ఒకజిల్లా గ్రంథాలయము యేర్పాటు చేయు పథకమును అమలుచేయుటకై యీడబ్బు వినియోగము కాగలదు. ఈనాడు విజ్ఞానప్రదమైన పుస్తకాలను ప్రజలకు అందజేయగల గ్రంథాలయాల లోటు మనకు స్పష్టముగా కనుపించు చున్నది. యీ పథకము చక్కగా అమలుచేసినచో అటువంటి లోటు తీరగలదు. మన ప్రణాళికలు చాలమంచివేకాని అమలులో అవకతవకలు జరుగుచున్నవి. ఈఅవకతవకలు నివారింపబడుట అత్యంత అవసరము.

మన దేశములో మొత్తము మూడునూర్ల ఇరువది పైచిలుకు జిల్లాలు కలవు. ఇందులో ప్రస్తుతము నూరుజిల్లాలలోమాత్రమే జిల్లా గ్రంథాలయాలు కలవు. మిగతా రెండు నూర్ల ఇరువది పైచిలుకు జిల్లాలలో రెండవ పంచవర్ష ప్రణాళికా కాలమున జిల్లా గ్రంథాలయాలను ఏర్పాటు చేయవలసి యున్నది. ఈ జిల్లా గ్రంథాలయాలకు కేంద్రముగా ప్రతి రాష్ట్రమందు లేక భాషాప్రాంతమందు ఒక కేంద్ర గ్రంథాలయము నెలకొల్పబడగలదు. గ్రామ గ్రంథాలయాలకు పుస్తకాలను అందజేయు నిమిత్తం జిల్లా గ్రంథాలయాలు సంచారశాఖలను కూడ నిర్వహించ కలవు. గ్రంథాలయ నిర్వాహకులకు శిక్షణ నిచ్చుటకొరకై కేంద్రశిక్షణసంస్థను నెలకొల్పి, నిర్వహించుటకు పది లక్షలరూపాయలు కేటాయించబడినవి. ఈడబ్బంతయు సద్వినియోగము గావలసి యున్నది. కేంద్రప్రభుత్వము ఉన్నతోద్దేశములతో, ఔదార్యముతో ఇటువంటి పనులకొరకు కేటాయించుచున్నడబ్బు చక్కగావ్యయము చేయబడుట అవసరము.

మొదటి పంచవర్ష ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వము నెలకొల్పిన గ్రంథాలయాల వివరాలు, వివిధ రాష్ట్రాలలోని గ్రంథాలయాలకు ఇచ్చుచున్న ఆర్థికసహాయముఒక ప్రకటనలో వెల్లడి చేయబడినది. యీ ప్రకటన పరిశీలించినప్పుడు హైదరాబాద్ రాష్ట్రము యొక్క ప్రస్తావన యెక్కడను కనపడలేదు. మాకు తెలిసినంత వరకు హైద్రాబాద్ లో యిటువంటి జిల్లా గ్రంథాలయాలు నెలకొల్పబడి పని చేయుచున్నట్లు కనపడదు. మొదటి పంచవర్ష ప్రణాళికా కాలమున హైద్రాబాద్ రాష్ట్రమునకు యీ విధమైన సహాయము లభించినట్లు నిదర్శనాలు కనుపించలేదు. ఇందుకు కారణ మేమో తెలియదు. కేంద్రప్రభుత్వం హైద్రాబాద్ రాష్ట్రమును విస్మరించినదా లేక హైద్రాబాద్ ప్రభుత్వము ఈ సహాయము పొందుటలో అశ్రద్ధ చేసినదా యను సందేహాలు కలుగుచున్నవి. ఈ సందేహాలు నివారణ చేయబడుట అవసరము.

హైద్రాబాదు రాష్ట్రములో రెండు సంవత్సరాల క్రిందగ్రంథాలయ శాసన మొకటి ఆమోదించబడినది. కాని అమలులో యీశాసనము వలన లాభము ప్రజలకు కల్గుచున్నట్లు కనపడదు. లోకల్ ఫండు పన్ను సక్రమముగా వసూలు చేయబడుచున్నది. కాని గ్రంథాలయాల శాసనము అమలువలన లాభము మాత్రము ప్రజలకు కలిగినట్లు కానరాదు. ఇందుకు కారణము వివరించవలసిన బాధ్యత విద్యాశాఖమీదకలదు. విద్యాశాఖా మంత్రిగారు మరియు కార్యదర్శిగారు గ్రంథాలయోద్యమాభిమానులని ప్రతీతి. వారు తమ ఉపన్యాసాలలో హైద్రాబాద్ గ్రంథాలయ శాసనముయొక్క ఉత్కృష్టతను గూర్చి ప్రస్తావించుట జరుగుచుండును. కాని అమల్లో మాత్రము ప్రయోజనము కనబడుట లేదు.

హైద్రాబాదులో కొన్ని పెద్ద గ్రంథాలయాలు కలవు. కాని అవి సరియైన స్థితి లో లేవు. పాడ్ లైబ్రరీవంటిగ్రంథాలయము శిథిలావస్థలో ఉన్నది. ఇటువంటి స్థితిలోనున్న గ్రంథాలయాలు మరికొన్ని కనపడుచున్నవి. ఈగ్రంథాలయాలను జీర్ణస్థితినుండి తప్పించి వానిని ప్రజలకు ఉపయోగపడునట్లుగా చూడవలసిన బాధ్యత ప్రభుత్వము మీద కలదు. ఆ బాధ్యతను వారు గమనించినట్లు కనపడదు. మన పట్టణమున జాగీర్దార్లు, సంస్థానాధీశ్వరులు స్వంత గ్రంథాలయాలను నెలకొల్పియున్నారు. ఆగ్రంథాలయాలు కొన్ని మారిన పరిస్థితులలో సరియైన స్థితియందులేవని వినినాము. ప్రభుత్వము ఈ గ్రంథాలయాలను ఆ యా జాగీర్దార్లు మరియుసంస్థానాధీశ్వరుల అనుమతితో ఒకచోటచేర్చి వానిని ప్రజలకు ఉపయుక్తమగునట్లుగా నిర్వహింపజేయుట అవసరము.

ముడి పట్టు ఉత్పత్తి

న్యూఢిల్లీ, సెప్టెం 22

వచ్చిన బెంగాలు రాష్ట్రంలో మాల్దావద్ద నాణ్యమైన ముడిపట్టును ఉత్పత్తిచేసే ఒక అధునిక యంత్రాగారాన్ని నెలకొల్ప తలపెట్టబడింది.

భూమికైగల సమష్టి హక్కు

భూదాన కార్యకర్త
శ్రీ లవణం వివరణ

హైద్రాబాదు, సెప్టెంబర్ 20

"ప్రపంచలో ఉండే భూమి సంపద మొత్తం అంతటిపైనా ప్రపంచంలోఉండే ప్రాణికోటి కంతకీ ముఖ్యంగా మానవులందరికీ వాటిని అనుభవించేహక్కు ఉన్నది. అది భూదానోద్యమం గుర్తింపజేయుచున్నది. ఈ సమష్టి హక్కునుగుర్తించుటయనునది కార్యక్రమ రూపంలో యీ అమాన్య నిర్మూలనగాను భూమి సంపద గ్రామీకరణముగాను రూపొందు చున్నది. అయితే ఒక్కహక్కును గుర్తింపజేయుటే కాక భూదానోద్యమం మానవుని బాధ్యతనుకూడ తెలుపుచున్నది. మానవులు సంపద అనుభవిస్తూఉంటే వాటిలోటు ఏర్పడుకున్నది. ఆ లోటునుతీర్చి ఎప్పటికప్పుడు అవకాశములను అభివృద్ధి చేయుటకుకూడ ఉత్పత్తి సాధనముల గ్రామీకరణముఅవసరమగుచున్నది" అని వినోబా జయంతి సప్తాహ సందర్భంలో హైద్రాబాద్ పరిసరములలో పాదయాత్ర సలిపిన దళ నాయకుడు శ్రీ లవణం అమీర్ పేట ప్రకృతి చికిత్సాలయంలో జరిగిన సభలో వివరించారు.

భూదానోద్యమ ఆదర్శము గంగాసన విముక్త సమాజంగురించి ప్రస్తావించి శ్రీ లవణం ఇలా అన్నారు. భూదానోద్యమం శాసన విముక్త సమాజమును తన ఆదర్శంగా సేర్కొంటున్నదంటే, చాలా మంది పొరపాటుగా అభిప్రాయపడుతున్నారు. శాసనవిముక్త సమాజం ఒక్కరోజులో ఏర్పడేదికాదు. శాసనవిముక్తి సమాజం ఏర్పడేవరకూ శాసనం ఉండితీరుతుంది. అందుకనే శాసనవిముక్త సమాజమునకు చేయు కృషి శాసన విభాజిత సమాజమును ఏర్పరచునదిగా ఉండగలదు. శాసనము ఎంతగా సమాజంతంత్రపైనా విభజింపబడి వికేంద్రీకృతమౌతుందో అంతగా శాసనవిముక్తి ఏర్పడతుందనీ పూర్తి శాసన విముక్త సమాజమునది నేటి స్థితిలో ఆదర్శం మాత్రమేనని కనుక ఒక ప్రక్క జనశక్తిద్వారా ప్రజా చైతన్యాన్ని మేలుకొలుపు ప్రయత్నం జరుగుచుండగా మరొక ప్రక్క శాసనంద్వారా శాసన విభజనమునకు కృషిజరుగవలెను. శాసనముద్వారా జరుగు ఇట్టి కృషికి జనశక్తిద్వారా జరుగుకృషికి పైరుధ్యము ఎంత మాత్రములేదు. సరిగదారెదూ ఒక దానికి మరియొకటి సహాయకారి కాగలవు.

నేటి పరిస్థితులను బింబావలోకనం చేస్తూ భూదానోద్యమం పార్టీ రహిత ప్రజాస్వామ్య స్థాపనను వాంఛిస్తోందని శ్రీ లవణం అన్నారు. ఆయన ఇంకా యిలా ప్రవచించారు: మానవుడు మానవత్వం అని భావ్యము. సాంఘిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, సాంస్కృతిక రంగములన్నీ పరస్పరావలంబులైనవి. మానవ జీవితంలో యివన్నీ పరస్పరం పెనవేసుకుని ఉన్నవి. అలాంటప్పుడు నేటి రాజకీయపార్టీలు కృత్రిమంగా రాజకీయ భేదాభిప్రాయములను ఆధారంచేసుకుని కక్షలను పెంచుచున్నవి. ఇది అత్యంత హానికరము. దీనివల్ల మానవులలోని సమాజగుణములైన సంఘపురోభివృద్ధికి అవసరగుణములైన ప్రేమ, స్నేహము, సత్యము, త్యాగము, ఐక్యత తొలగుచునవి చెబ్బతినుచున్నవి. కనుక ఈ గుణములను పెంపొందించవలెనంటే వాటికి వ్యతిరేకములను వ్యవస్థలను కొనసాగనివ్వరాదు. కనుక పోను పోను పార్టీ విభేదాలను పెంచుటకంటే కార్యక్రమములపైకలసి కృషిచేయుటను పెంపొందించవలెను. అందుచేతనే భూదానోద్యమం కొన్ని సమస్యలకు పరిష్కార మార్గములను చూపుచూపాటిపై ఏకీభవించు వారందరినీ ఐక్య కృషికి ఆహ్వానించు చున్నది. ఇట్టి ఐక్యకృషి పార్టీలలోని కక్షతత్వాన్ని నిర్మూలించి నిజమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించుటకు తోడ్పడగలదు.

సాహిత్యం భావప్రచారమునకు ఉత్తమ సాధనమనీ అయితే సాహిత్యంలోనే భావం నిలిచిపోతే ప్రయోజనం ఉండదనీ భావాన్ని ఆదరణలోనికి తెచ్చినప్పుడే దానికి పటుత్వము అభివృద్ధి కాగలవనీ ప్రచారమైనభావం ఆదరణలోనికి వస్తూఉంటే క్రొత్త క్రొత్త పటుతరమైన భావములు వస్తూఉండగలవనీ కొత్త భావములతో ఆదరణనుండి అనుభవాలను సేకరించి నవసాహిత్యంఉద్భవించగలదనీ, కనుక సర్వోదయ సాహిత్య ప్రచారమందుకూడ ఈ విషయాన్ని విస్మరించరాదనీ శ్రీలవణం విజ్ఞప్తి చేశారు.

సభా ప్రారంభంలో సర్వోదయ సాహిత్య ప్రచారసమితి సంచాలకులు శ్రీ రామకృష్ణధూత్ శ్రీ లవణంను పరిచయంచేస్తూ సర్వోదయ తత్వాన్ని నూతన దృక్పథంతో అధ్యయనం చేసిన యువకుడనీ కనుక లవణంగారు చెప్పే విషయాలు తాత్వికంగానూ ఆదరణ రీత్యాకూడా పెద్దలూ, యువకులూ జాగ్రత్తగా పరిశీలించదగినవని అన్నారు.

గంగానది వరదలు

పలు గ్రామాలకు నష్టం

ముజఫర్ పూర్, సెప్టెం 22

రాక్ హెలూర్ మహానర్ పోలీస్ స్టేషన్ లక్రిందగల 24 గ్రామాలు అనగా 260 చదరపుమైళ్ళ ప్రాంతం గంగానది వరదలు అకస్మాత్తుగా హెచ్చడంవల్ల నష్టపడినవని అధికార సమాచారం తెల్లడిస్తున్నది.

గంగానది నీటిమట్టం పెరగడంవల్లను బురిగండక్ ఖాగమతి నదులు ఉప్పొంగడంవల్లను పోహార్, బైరాగినియా పోలీస్ స్టేషన్ల క్రింద గల కొన్ని గ్రామాలు అనగా 80 చదరపు మైళ్ళు జలమయమైనాయి. ఈ వరదల వల్ల కలిగిననష్టం ఇంకా అంచనా కట్టబడలేదు.

బ్రిటిష్ ఫ్రెంచి రాయబార కార్యాలయాలు

యంగ్ సోషలిస్టులీగువారిచే ప్రదర్శనలు

కొత్తఢిల్లీ, సెప్టెం 22

యంగ్ సోషలిస్టులీగ్ బాలంటీర్లు నేటి ఉదయం బ్రిటిష్ హైకమీషనర్ మరియు ఫ్రెంచి రాయబార కార్యాలయంముందు 'క్విట్ సూయజ్' నినాదాలు చేస్తూ ప్రదర్శనల జరిపారు.

సూయజ్ కాలువ వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుటకు సమకట్టక బ్రిటిష్ ఫ్రాన్సులు సైనిక సన్నాహాల్ని జరుపుకుండటమునై ఆక్షేపణ సూచకంగా ఈ ప్రదర్శనలు ఏర్పరచబడినవి.

బాలంటీర్లు ప్లకార్డులను ధరించి ఈజిప్టుపై చేయి చేసుకోగూడదు, సూయజ్‌ను వదలివెళ్ళాలి, సూయజ్ వివాదంపై ఆసియారాజ్యాలు అన్నీ ఒకటే త్రెంచి బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించాలి అనే నినాదాలు చేశారు.

బ్రిటిష్ హైకమీషనర్ కార్యాలయంనుండి త్రెంచి ఎంబసీకి వెళ్ళుతూ నానర్ దీర్ఘకాలం జీవించాలనే నినాదాన్ని చేశారు. వాలంటీర్ దళ నాయకుడు త్రెంచి రాయబార కార్యాలయంముందు చిన్నపాటి సమావేశాన్ని ఏర్పాటుచేస్తూ నేటి ప్రదర్శన చిన్నాపూర్వకమైనదని అవసరంవస్తే ఇంతకన్నా పెద్దపాటి ప్రదర్శనల ఏర్పాటు చేయగలమని ప్రకటించాడు.

సోలార్ కుక్కర్లు

దేశంలో డిమాండు లేనందున ఉత్పత్తిని విరమించే ఉద్దేశం

కొత్తఢిల్లీ, సెప్టెం 22

స్వదేశంలో సోలార్ కుక్కర్స్‌కు ఎక్కువ డిమాండ్ లేనందువల్ల భారత ప్రభుత్వం దీనిని ప్రచారం చేసే ఉద్దేశాన్ని విరమించుకొన్నదని భావింప బడుచున్నది.

నేషనల్ ఫిజికల్ లేబొరేటరీ వారు దీనిని తయారుచేశారు. దీనిని వ్యాపార పద్ధతిలో ఉత్పత్తి చేయుటకు పూనుకోలేదు. ఈ కుక్కర్‌లను తయారుచేయడానికి లైసెన్సు పొందిన ఒక బొంబాయి సంస్థకూడా దీని ఉత్పత్తిని ఆపుచేసినదట. కలకత్తాలోని మరొక సంస్థకూడా ఇంతేను.

విదేశాలలో మాత్రం సూర్యరశ్మితో పనిచేసే ఈ పొయ్యిపట్ల ఎక్కువ ఆసక్తిని కనబరుస్తున్నారు. అట్టి దేశాలు ఇని ఇరాన్ ఈజిప్టు నైజీరియా, ఆస్ట్రేలియా, యునైటెడ్ స్టేట్సు. ఈ దేశాలకు సోలార్ కుక్కర్స్ స్యాంపిల్‌లు పంపబడినవి.

రాష్ట్రేతర ఒరియా ప్రాంతాలు

ఒరిస్సాలో చేర్చబడేవరకు పోరాటం సాగింపకలకత్తా ఒరియన్‌ల దీక్ష

కలకత్తా, సెప్టెం 22

రాష్ట్రాల పునర్నిర్మాణ బిల్లును అనుసరించి ఒరియాలకు జరిగిన అన్యాయాన్ని నిర్మూలించుటకుగాను శాంతియుతమైన పోరాటాన్ని సాగించుటకు కలకత్తాలోని ఒరియాలు నిన్న సాయంత్రం దీక్షబూనారు- వీరినమావేశానికి పండిత్ మిశ్రా అధ్యక్షత వహించారు- పొత్తం మూడులోజులపాటు ఏర్పాటు చేయబడిన కలకత్తా నగర ఒరియన్‌లసభలు రేపటితో పూర్తికాగలవు.

భారత ప్రభుత్వం కొంత అలస్యంగానైన భాషారాష్ట్రాల ఏర్పరుస్తున్నందుకు సంతోషింపవలసినదే. అయితే ఇందు కొందరికి అన్యాయాలుజరుగుతున్నవి- బీహారు, మధ్య ప్రదేశ్, ఆంధ్రరాష్ట్రాలలో ప్రస్తుతం ఉండిపోయిన ఒరియా ప్రాంతాలు ఒరిస్సాలో చేర్చబడేవరకు ఒరియన్‌లు విశ్రమించరాదు- శాంతియుతంగా నిరంతరం పోరాడాలిఅని పండిత్ మిశ్రా ఉద్ఘాటించారు. ఈ ఒరియన్‌ల సమావేశానికి గణతంత్ర పరిషత్, కమ్యూనిస్టుపార్టీ, పి-ఎస్-పి- సోషలిస్టుపార్టీ, కాంగ్రెస్ మినహా ఇతర రాజకీయ పక్షాల ప్రతినిధులు హాజరయినారు.

బెంగాలీ నాయకులు సురేంద్రనాథ్ తాగూర్, నీహారేందుదత్తమున్నగువారు ఒరియాల జీవాండ్లబలపరుస్తూ ప్రసంగించారు- కలకత్తా నగరంలో నాలుగు లక్షలమంది ఒరియన్‌లు కలరు.

పరిశ్రమల పేరుతో లూటీ

(స్వ. వి)

వరంగల్లు, సెప్టెం 21

లఘుపరిశ్రమల పేరుతో ఈమధ్య కొంతమంది "కామర్సు అండ్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటునుండి దాదాపు లక్షరూపాయిలు కాజెయ్యాలని చూస్తున్నట్లు అతి విశ్వసనీయంగా తెలుస్తున్నది.

సుమారు 5-6 మాసాలనుండి స్థానికులు కొంతమంది లఘుపరిశ్రమల పేరిట శేక వ్యవసాయదారులకు ఇనుము మొదలగు పనిముట్లు సప్లయి చేస్తున్నామని అధికారులను ముఖ్యవరచి" కామర్సు అండ్ ఇండస్ట్రీస్ డిపార్టుమెంటుకు అప్లికేషన్లు పెట్టుకొని ప్రభుత్వంనుండి సుమారు లక్షరూపాయిలు కాజేయనున్నారు.

ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడనున్న ఈ తరుణంలో తెలంగాణా అక్రమాలుజరుగటం శోచనీయమనియు, మోసకారులచేతుల్లో డబ్బువడకమును పేద అధికారులు సరియైన పరిశీలన జరుపవలసినదిగా నిన్న శ్రీ వి వైకుంఠం గారి అధ్యక్షతన కేంద్ర కార్మిక సంఘ కార్యాలయంలో జరిగిన సమావేశం ప్రభుత్వాన్ని కోరింది.

హరిజనులకు కాంగ్రెస్ అండ

శ్రీ సంపత్‌కుమార్ వివరణ

హుజూరాబాద్, సెప్టెంబర్ 22

హుజూరాబాద్ తాలూకాకు చెందిన రాములపల్లె ఎలబోతారము గ్రామాలలో 14,15 తేదీలలో కా॥ కాంగ్రెస్ అధ్వర్యమున బహిరంగ సభ జరక్రధ జరుపబడెను. అందులో యువజన కాంగ్రెసు అర్గనైజరు వి. సంపత్‌కుమార్ ఉపన్యసించినారు- ప్రభుత్వ పంచవర్షప్రణాళిక విజయాలు కా॥ లో ఎన్.ఇ.ఎస్. ప్లాకుచేయబోవు ఘనకార్యాలు గురించి వీరు మాట్లాడినారు. ఇంకా రెండవ పంచవర్షప్రణాళికలో జిల్లా మొత్తానికి 4 రూపాయలు ఖర్చు అని అందులో ఒక కోటి రూపాయలు విద్యకొరకే నని తెలిపారు.

హరిజనులకు కాంగ్రెసు ప్రభుత్వము చేయుసహాయములు, పాఠశాల పిల్లలకు కాంగ్రెసు ప్రభుత్వం ఇచ్చే వజీఫాడబ్బు గురించి చెప్పినారు. అస్పృశ్యతా నివారణ చట్టము గురించి సవిస్తరముగా ఉపన్యసించినారు. ఇంకా హరిజనుల కష్టాలు నివారణ కావలెనన్న కాంగ్రెసుకు అండగానిలచి ఉండవలెననిరి.

తర్వాత గ్రామములోని ముఖ్యమైన కాంగ్రెసు కార్యకర్త డి. గోపాల్ రెడ్డిగారు ఉపన్యసించినారు. తర్వాత మోహన్ దళముచే "అమరజీవి" అనే బుర్రకథ చెప్పబడెను. ఆసభకు దాదాపు 6, 7 వందల మంది ప్రజలు వచ్చినారు. తాలూకా కాంగ్రెసు అధ్వర్యమున రాత్రి రెండు గంటలకు సభవిజయవంతముగా జరిగినది.

ఆర్య వైశ్యసంఘం

సికింద్రాబాదు, సెప్టెంబర్ 22

వైశ్య యువజనసంఘ సర్వసభ్య సమావేశము 16-9-56 ఆదివారము శ్రీలచ్చులింగయ్యగారి అధ్యక్షతలో జరిగెను.

1. వైశ్య యువజన సంఘము పేరు ఆర్య వైశ్యసంఘ సికింద్రాబాదుగా మార్చుటకు తీర్మానించబడెను.

2. అవ్వన్న పేట రైలు ప్రమాదములో మరణించినవారిపట్ల సానుభూతి విచారము ప్రకటిస్తూ తీర్మానించబడెను.

3. నూతన కార్యవర్గం దిగువ వారితో ఎన్నుకోబడెను.

అధ్యక్షులు: శ్రీ రుమాళ్ళబుచ్చి వీరయ్యగారు. ఉపాధ్యక్షులు: శ్రీలచ్చులింగయ్య, పుష్పనారాయణగార్లు. కోశాధిపతి: శ్రీగిరిపెల్లి నరసిములుగారు. ప్రధాన కార్యదర్శి: శ్రీమునిశెట్టి వీరేశం గుప్తగారు. సహాయ కార్యదర్శులు: శ్రీగడ్డం లింగయ్య మరియు శ్రీమరుమాముల లక్ష్మీనారాయణగార్లు.

గాన కచేరి హైద్రాబాద్

కళాకారుల సంగీతసంఘ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 23వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు నారాయణగూడ జె-ఎం సి-ఎ- వెనుకగల హనుమాన్ దేవాలయంలో హిందూస్తానీ సంగీత కార్యక్రమం జరుగుతుంది- శ్రీ బాపూరావు గాత్రం, ఆర్- సత్యనారాయణ వీణార్, కేశయ్యతబ్లా.

సూయజ్ వివాదంపై యుద్ధం

వచ్చిన సిలోన్ తటస్థంగా ఉంటుందని ప్రధాని ప్రకటన

కొలంబో, సెప్టెం 22

సూయజ్ వివాదంపై ఒక వేళ యుద్ధమే చెలరేగే పక్షంలో సిలోన్ అందు తనుల్కొన్న బోదని సిలోన్ శాసనసభలో ప్రధాని బండారు నాయకే విశదం చేశారు.

"సిలోన్ ఎట్టి పరిస్థితుల్లోను యుద్ధంలో చిక్కుకొన దలపడం లేదు. తటస్థంగా ఉండదలుస్తున్నది. యుద్ధమే తటస్థించిన సిలోన్‌లోని స్థావరాల ఉపయోగించుకొనకుండా ఉండుటకు బ్రిటన్ వాగ్దానం చేసినది" అని వీరు అన్నారు.

ఇప్పుడే యుద్ధభయమేమీ లేదనీ, సూయజ్ వివాద పరిష్కారానికి బలాన్ని ఉపయోగించే విషయమై తొందరపాటు కూడదనే పాశ్చాత్య రాజ్యాలు భావిస్తున్నాయని తెలిపారు.

ప్రపంచ ఆరోగ్య సంస్థ

న్యూఢిల్లీ, సెప్టెం 22

ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆగ్నేయ ఆసియా ప్రాంతీయ సంఘం 9 వ సమావేశం న్యూఢిల్లీలో సెప్టెంబరు 24 నుంచి 29 వరకు జరుగుతుంది. ఈ సమావేశానికి భారతదేశం తరపున హాజరయే ప్రతినిధి వర్గానికి ఆరోగ్యశాఖ డైరెక్టరు జనరలు లెఫ్టినెంట్ కర్నల్ సి. జె. లక్ష్మణ్ నాయకత్వం వహిస్తారు.

1956 వ సంవత్సరపు బడ్జెటు, ఆ సంవత్సరములో నిర్వహించవలసిన కార్యక్రమాలు మొదలైన విషయాలను గురించి సమావేశంలో చర్చలు జరుగుతాయి.

నేపాల్ ప్రధాని చైనా పర్యటన

డెమోక్రాటిక్ పార్టీ విముఖత

కాట్మండు, సెప్టెం 22

నేపాల్ డెమోక్రాటిక్ పార్టీ నాయకుడు డాక్టర్ కె వి. సింగ్ నేపాల్ ప్రధాని చైనాకు వెళ్ళుటను వ్యతిరేకించాడు.

పార్టీ సమావేశంలో ఆమోదించబడిన తీర్మానంలో ప్రధాని చైనా వెళ్ళుట దేశపు ప్రయోజనాలకు భంగకరమని విదుర్కుతో చూచిన ఇది నిజమని పేర్కొన బడినది. డా॥సింగ్ పెకింగ్‌లో పెక్కుసంవత్సరాలు గడిపాడు.

నేపాల్ ప్రధాని టి.పి. ఆచార్య సెలరోజులపాటు చైనా జపాన్‌లందు సుహృద్భావ పర్యటనచేయుటకై నిన్న కాట్మండునుండి బయలుదేరాడు- చైనా జపాన్ ప్రభుత్వాలు ఇతనికి ఆహ్వానాన్ని పంపినవి.

రాష్ట్ర బరువుఎత్తు పోటీలు

హైద్రాబాద్, సెప్టెం 22

రాష్ట్ర బరువుఎత్తు సంఘ పదమూడవ వార్షిక పోటీలు అక్టోబర్ మొదటివారంలో హెచ్.పి.సి.సి. అధ్యక్షులు కె. వి. నరసింగరావుగారి ఆధ్వర్యంలో జరుగుతవి. ఎంట్రీలు కేరాఫ్ హైద్రాబాద్ స్విమ్మింగ్ అసోసియేషన్ అని వ్రాసి అక్టోబర్ 2 వ తేదీలోగా పంపాలి. ఈ సంఘ కార్యదర్శి ఎమ్. వెంకట్ ఈ సంవత్సరం ఒలింపిక్ పద్ధతిపై ఈపోటీలు జరుగగలవని తెలిపారు.

మీ పండ్ల రక్షణకై

నాసిరకపు పండ్లపొడి (మంజన్) వాడుటవల్ల మీ పండ్లు తొందరగా ఊడిపోవు అవసరము కలదు. వీటి భద్రత, శుభ్రత, మరియు దృఢముగా ఉంచుకొనుటకు ఎల్లప్పుడు "మంజన్ ఫారూఖీ" నే వాడండి. ఎందుకన "మంజన్ ఫారూఖీ" దంతములకు, చిగుళ్ళకు రోగముల రానీయజాలని వస్తువులచే సిద్ధము చేయబడినది. పవేర్యా, (పండ్లలో చీము కారుట) నోటి దుర్వాసన, పండ్లనుండి చీము రక్తము కారుటను తొందరగా నివారించును. మరియు వీటిని దరికి రానీయదు. కావున దినమునకు రెండు తూరులు "మంజన్ ఫారూఖీ" తో పండ్లను శుభ్రము చేయుట అలవరుచు కొనుడు.

తయారు చేయువారు: కార్ఖానా "జిందా తిలస్మాత్"
హైద్రాబాద్ (ద)
Univarsal. పోస్టు: "జిందా తిలస్మాత్"

కేంద్ర సాంఘిక సంక్షేమ సంఘ అనుబంధం

మహిళా శిశుసంక్షేమంలో క్రొత్త రూపును ధరిస్తున్న యు. పి.

అది ఏప్రిల్ 25. అలహాబాద్ సంక్షేమ విస్తృతి ప్రాజెక్టు క్రింద గల పద్ధెనిమిది గ్రామాలందు కేంద్రాలు పనిచేయ ప్రారంభించాయి. గ్రామం వెలుపలగల తెర్‌వాయి కేంద్రంలో 4 నుండి 8 సంవత్సరాలుగల పిల్లలు నలుబదివరకు నిండిపోయినారు. వీరిని పర్యవేక్షిస్తున్న గ్రామసేవిక ఉపాధ్యాయురాలుగా అనుభవం గణించినది. పిల్లలు కేంద్రంలో ప్రవేశింపగానే వారి బాధ్యతల ఈయను స్వీకరించినది. ఈ కేంద్రంలోగల మంత్రసానివద్ద తమ సాధారణ వ్యాధులకు చికిత్స పొందడానికి నలుగురు స్త్రీలుకూడా వచ్చారు.

పిల్లలను పరిశుభ్రంగా స్నానం చేయించి ఒక్కొక్కరికి మూడునుండి నాలుగు కొన్నుల చొప్పున పాలు ఇవ్వబడినవి. ఆ తర్వాత వారికి చదువను వ్రాయను నేర్పడానికి ఒక గంట కాలం వినియోగింపబడినది వీరు చిన్న వయస్కులయినప్పటికి చాలా మంది పిల్లలకు చదువను వ్రాయనువచ్చు. ఇందులో కొందరు మొదటి తరగతి టెక్స్టు బుక్‌ను గూడ చదువుతారు. కలసిపాడటం, ఆ పాటలకు తగినట్టుగా భావం వ్యక్తమయ్యేలాగు కొద్దిగా అభినయించడం గూడా వచ్చును.

మంత్రసాని శిక్షణ పొందిన యోగ్యురాలయిన కార్యకర్త. కానిఆమె వద్ద సాధారణంగా ఎక్కువ సంఖ్యలో గర్భిణి స్త్రీలు తమ వ్యాధులు చూపించుకొనడాని వస్తూ ఉండటం లేదు. రోజుకు సాధారణంగా ఇద్దరు ముగ్గురు వస్తుంటారు. గర్భిణీ స్త్రీల శారీరక పరిస్థితుల పరిశీలించి వారికి తగు ఔషధముల వాడుటకు సలహా ఇవ్వడం ప్రసూతి దినాలలో వారి ఇండ్లకు వెళ్ళి చూస్తూరావడం ఈమె పని. ప్రాజెక్టు ఆచరణ కమిటి కన్వీనర్ శ్రీమతిఎస్. వర్మ ఖాదీవస్త్రాన్ని గ్రామసేవికకు ఇచ్చి కేంద్రంలో ఉండు పిల్లలకు దుస్తులు తయారు చేయుటకు ఇచ్చారు. ఖాదీదుస్తులు కుట్టబడిన తర్వాత పిల్లలు ఉదయం స్నానంకాగానే వాటిని తొడుగుకొని చదువను వ్రాయడం నేర్చుకొనడం ఆటలాడుకొనడంలో నిమగ్నమవుతారు.

ఉదయం పది గంటలయినది. మేము పైగంబర్‌పూర్ కేంద్రానికి చేరుకొన్నాం. ఇక్కడకూడా పిల్లల సంక్షేమం అభివృద్ధిలోనే ఉన్నది. ఈ కేంద్రములో నలుబది మంది పిల్లలు కలరు. వీరికి వ్రాయను చదువను పిల్లలఆటవస్తువులను బొమ్మలను తయారు చేయడం నేర్పబడుతున్నది. ఈ కేంద్రంలో ప్రసూతి సౌకర్యములకై ఎట్టి అవకాశములు లేక ఏర్పాట్లు చేయబడలేదు. ఒక దాయి మాత్రం కలదు. గర్భిణీ స్త్రీల చూడటం వారి ఇండ్లకు వెళ్ళి సహాయపడటం ఈమె పని. ఈ కేంద్రాన్ని నిర్వహిస్తున్న గ్రామసేవిక పరిసర గ్రామాలను క్రమంగా వెళ్ళి యువతులకు ఈడు వచ్చిన పిల్లలకు చదువను వ్రాయడం మరియు చేతి పనులను నేర్పి వస్తుంటుంది.

అక్కడినుండి మర్‌హూనా కేంద్రానికి వెళ్ళినాము. ఇక్కడి గ్రామసేవిక అనుభవంగల పెద్ద మనిషి స్థానిక ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నది. పిల్లల అక్షరాస్యతా తరగతుల నడుపుచున్నది. దీనిలో 50 మంది బాలబాలికలు కలరు. చాలా ఉత్సాహంగా నవ్వు మొహాలతో కాన్పించారు. తాము నేర్చుకొన్న విషయాలు అనగా వ్రాయడం చదువడం అటలు వరఖాతో నూలు వడకడం పాటలనుపాడి చూపించడానికి కుతూహలపడినారు. అక్షరాస్యతా తరగతులు బాగా నడుస్తున్నాయి. దాదాపు 20 మంది పెద్ద పిల్లలు పంఖాల అల్లడం నూలు వడకడాన్ని నిపుణతతో ప్రదర్శించారు.

గ్రామాల సందర్శన

అలహాబాద్ ప్రాజెక్టు క్రింద గల ఈ మూడు కేంద్రాలు చక్కగా పనులను కలిగి ఉన్నాయి. వీనిపై పెద్ద బాధ్యత ఈతరపు గ్రామీణ బాలురు ఈ విషయాన్ని గ్రహిస్తున్నారు. సంక్షేమ విస్తృతి ప్రాజెక్టులనుండి ఇవ్వబడిన పిలుపును అందుకొని వ్రాయను చదువను నేర్చుకొనడమేకాక తీరికకాలాన్ని ఉపయోగకరమగు వృత్తి పనుల నేర్చుకొనడంలో గడుపుతుండటం సంతోషకరమైన విషయం. సంక్షేమ ప్రాజెక్టుల స్కీము బాలుర ప్రగతికి కారకమవుతుండడం ఆహ్వానింపదగినది. గ్రామాలలో మంచి మార్పు వస్తున్నది. ఈ రంగంలో ముందంజ తప్ప వెనక్కుపోవడమనేది ఉండదు.

గ్రామస్తులు స్వచ్ఛందంగా ప్రాజెక్టు కేంద్రాలకై ఇండ్లను, భూములను ఇవ్వడానికి ముందుకు వస్తున్నారంటే; సంక్షేమ కార్యక్రమాలపట్ల ఎక్కువ ఉత్సాహాన్ని చూపుతున్నారంటే, శ్రమదానమును చేస్తున్నారంటే ఎవరికి ఆశ్లాఘనీయం కంగింపదు. అలహాబాద్ ప్రాజెక్టులో మూడు కేంద్రాలలో పైగంబర్‌పూర్, మరుహా కేంద్రాలందు గ్రామస్తులు ఉచితంగా ప్లాటుఇవ్వజూపారు. తెర్‌వాయి కేంద్రంలో గ్రామం వెలుపల స్వచ్ఛమైన వాతావరణంలో గల బిల్డింగ్ ఇవ్వనైనది. దీనికి నామమాత్రపు కిరాయానే తీసుకొంటున్నారు.

గ్రామస్తులు తమ సాధారణ జీవితంలో భాగంగా ఇప్పుడు గ్రామ సేవికల స్వీకరిస్తున్నారు. ఇట్టి సేవకలకు గృహ వసతిని కల్పించడము అవసర సహాయాన్నిచ్చి ఆదుకొనడము జరుగుతున్నది. గ్రామ సేవికలు తమకు లభిస్తున్న సహకారమునుబట్టి ఆశించిన దానికన్నా, గ్రామపు స్త్రీలకు, బాలబాలికలకు ఎక్కువగా తోడ్పడుతున్నారు. గ్రామ సేవికలు వృత్తిపనుల నేర్పడము, ఉపాధ్యాయినిగా చదువు సంధ్యలు చెప్పడమేకాక, పెక్కు యితర ఉపయోగకరమైన విషయాల గ్రామ మహిళలకు తెలుపుతూ, వారికి, పిల్లలకూ సేవ చేస్తున్నారు.

హిమాచల్ విశేషాలు

(ఖేదాబేదీ)

హిమాచల్ ప్రదేశ్‌లో గల నిప్పూ పట్టణానికి పోవడానికి 80 మైళ్ళు గుండ్లు-బండలుగల పర్వతప్రాంత ప్రదేశమును పొట్టిగుర్రములపై స్వారి చేయవలసియుండును. ఆ పురాతన పద్ధతి ననుసరించియే మేము రాంపురం చేరుకున్నాము. రాంపురం ఒక చిన్న జిల్లా. ఇది చైనా అధిమవాసులకు చలికేంద్రము. రాంపురం వరకు మేము జీపులోనే వచ్చాము. అక్కడినుండి విధిలేక పొట్టిగుర్రాలపై ఎక్కవలసివచ్చింది. మేము మొదటి బస పింగలాలో చేశాము. అక్కడి పంచాయితీ సభ్యులతో ఒకరు పరిచయం చేయించారు. ఒక పంచాయితీ సభ్యుడు మందహాస వదనంతో మాతో, 'చూగారా, శ్రమదానం చేసి యీ అడవిప్రదేశాన్ని' పడగొట్టి ఎలా ఉపయోగకరంగా చేశామో అని మురిసిపోయాడు. ప్రయాసభరితంగాఉన్న యీ అడవి త్రవలను సక్రమంగా చేయడానికి మేమే సంకల్పించామని పంచాయితీ అధ్యక్షుడు మాకు తెలియజేశాడు.

పింగలా కేంద్రం నుశిక్షుతురాలగు ఒక హిమాచలవాసిని యగు గ్రామ సేవిక అధ్వర్యంలో నడుపబడుతున్నది. యీ గ్రామసేవిక క్రింద 17గురుబాలబాలికలు,25,గురువృద్ధి యౌవనస్త్రీలుకలరు.వీరంతా నన్ను ఒక్క దివసంకూడ విరామం తీసుకోనివ్వలేదు. గ్రామసేవిక సయాన కొంత, భయాన కొంత గ్రామస్తులతో పనిచ్చికాన కార్యక్రమాలలో లగ్నమయ్యేది. ఇక్కడ వైద్య సౌకర్యము బాగుగా లేదు. శిశువుపొందని నర్సు పని కలదేబాగా, అంతగా ఉపకరించడం లేదు. పింగలాకు ఐదు మైళ్ళ దూరంలో వైద్యశాల ఉన్నది. ఐదు మైళ్ళురవాణా సౌకర్యం లేకుండా యీ పర్వత ప్రదేశములో సంచరించాలంటే గ్రామస్థులకు కొంచెం ఇబ్బందితో కూడుకొన్న పనియే! ఇతర కేంద్రాలలో ఉన్నట్టు హిమాచల ప్రదేశంలోగూడ మంచి వైద్యశాలను స్థాపించి, చక్కని నర్సులను, శుశిక్షుతులగు బాయాలను పంపించవలసి ఉంది. హిమాచల ప్రాంతీయు లాశుభదివసాగమనానికి వేయికండ్లతో ప్రతీక్షిస్తున్నారు.

అపరాహ్నమంతా ఒక భవననిర్మాణానికి చంపాలు ప్రోగుచేయు నన్నాహంతనే సమాప్తమైంది. పంచాయితీ కమిటీ సభ్యుడొక డీబాద్యత వహించి అందుకొక డ్రామాను వేయించి మనిషిఒక్కంటికిరూపాయి చొప్పున వసూలు చేశారు. అదే కాకుండా కుటుంబానికి సగటున నాలుగణాల చొప్పున నిర్బంధంగా వసూలు చేయించడానికి ఏర్పాట్లు చేయించాము.

భవన నిర్మాణ కార్యక్రమం చకచకా సాగిపోతుంది. కార్మికులు, వడ్రంగులు, కమ్మరివాండ్లు, సుతారులు అంతా కలిసికట్టుగా "శ్రమదానం" చేశాయి. చాలమంది ఒళ్ళు వంచి పనిచేస్తే కొంతమంది నాలుకలువంచి పనితో సహకరించారు. 'జింక్‌పిట్లు' తప్ప ఇతరత్రా ఏవిధంగాను పింగలా ప్రజలు ప్రభుత్వాన్ని ఆశ్రయించలేదు.

ఇక్కడి పిల్లలు ముద్దులు మూటగడుతూ ఎంత ఆకర్షణీయంగా ఉన్నారు. అందుకే కాబోలు హిమాచల ప్రదేశీయులే అఖిల భారత జానపద నృత్య బహుమానములనన్నింటిని పొంద గలిగారు. సుకుమార కోమలగాత్రుల ప్రతి అడుగులో ఒక కళాకిరణం ఉట్టిపడుతుంటుంది. అమ్మాయిలన్నాఅబ్బాయిలేచాలఅందముగా ఉన్నారు. నాకు ప్రత్యేకంగా ఒక అబ్బాయి నన్నిహత్తుడయ్యాడు. వెడల్పగు ముఖం, చిరునగవులు చిలికించు పెదవులు, బోడి తలపై ఉన్ని టోపీ, మేనుకో పెద్ద ఉన్ని కోటువేసుకొని నేనక్కడ ఉన్నన్నాళ్లు నా వెంటనే ఉన్నాడు. ఎవరెరుగుదురు? ఒకనాడీ బాలుడే ప్రపంచ ప్రజానీకపు తలమానికమై ప్రభలచిందగలడేమో!

పింగలాలో ఉన్న దాయి చీనీ బౌద్ధమతస్థురాలు. ఆమెవెంట పదునాల్గు పత్సరాల కొడలొకటి ఉంది. ఆ చిన్న దానికి నేనే వ్రాయను చదువను నేర్పుతున్నాను. ఈ ముగ్ధను నర్సుగా తయారించాలని నా సంకల్పం. నిన్న గ్రామప్రజలు ఎలా ఆకర్షించుకోగలిగారని నేనా బౌద్ధదాయిని పృచ్ఛచేశాను. ఆమె ఇలా ప్రారంభించింది. మొదట గ్రామప్రజలు నన్నంతగా నమీపించలేదు. ఒకసారి ఒక స్త్రీ ప్రసవ వేదనతో నతమత మవుతుంటే నేను ఎలాగో ప్రయత్నించి తల్లినీ, పిల్లనూ గండం నుండి గట్టెక్కించాను. అదే పరంపరగా నాలుగైదు ప్రసవాలు సవ్యంగా సాగినవి. ఇప్పుడు నేనంటే గ్రామస్తులెంతో మర్యాదగా చూసారు అని ముగించింది.

పర్వత పగిడీలు, వెల్‌వెట్ ఉన్ని టోపీలు, గాంధీ టోపీలు యీ ప్రదేశంలో శ్రీ టేకసింగ్‌గారిని గౌరవించే అందుకు ఉన్నతమవుతాయి. వీరు కేంద్రాలో తమకుగల కొంత భూమిని ఒక రెండతస్థుల భవనాన్ని పాఠశాలకొరకు అర్పించారు. శ్రీమతి అమీన్‌చంద్ తన జీతగాండ్లలో ఇద్దరిని పాఠశాల పనులు చూచుకోవడానికి నియోగించారు. రామ్‌పూర్ జిల్లా మేజిస్ట్రేటు గారప్పటే గ్రామపట్వారీని పిలిపించి పైదాన లభ్య ఆస్తులను దప్తర్‌లో ఎక్కించారు. స్థానిక పార్లమెంటు సభ్యుడు శ్రీశర్మమరియు ఒక ఉద్యోగి పనులు సుళువుగా నెరవేరుటకు చాల సహకరించారు. శ్రీ టేకసింగ్‌గారి కుటుంబం చాల విస్తృతమైనదని విన్నాను. వారికి మొత్తం 21 మందిమనుషులుమనుమరాండ్రు ఉన్నారట.

దాదాపు పదివేల చైనా బౌద్ధ పర్వతప్రాంతీయులు అధిక సౌకర్యాలు గల రాంపురపట్టణానికి వస్తూపోతూ ఉంటారు. వారు తమ దారాసుతులతోపాటు వృద్ధులనుకూడ హిమాలయంనుండి సంతతధారా వాహనిగా పడు మంచునుండి తప్పించడానికి రాంపురంలో శీతాకాలమంతా ఉంచిపోతూ ఉంటారు. వారి వెంట పశుసంతతి విరివిగా ఉంటుంది. అందుకే వారి సంతానములో 25శతి పశువుల కాపరులుగానే నివసిస్తుంటారు. తతిమ్మ జనం కాయకష్టం చేసి పొట్టబోసుకుంటారు. వాళ్ళు చాలవరకు పర్వతగుహల్లోను, తాత్కాలిక కుటీరాల్లోను, పశువుల పొడ్లలోను, ధర్మశాలల్లోను నివసిస్తుంటారు, వీరి కొమల సంతానాన్ని సాంఘిక,కార్యక్రమాలద్వారాపోషించే బాధ్యత పౌరులపై, ప్రభుత్వంపై అమితంగా ఉంది. వీరి సౌకర్యార్థం చైనా భాషాపఠనావకాశాలు కలుగజేయుకుంటే, వీరిలో చాల వరకు తిరిగి స్వదేశీయాత్ర సాగిస్తారు.

నిర్వాసులపునరావాసం

ఇప్పటికి 287 కోట్ల వ్యయం

రచన: పి. ఎన్. చంద్ర

1947 ఆగస్టు 15నాడు మన దేశానికి స్వాతంత్ర్యోదయము కావడమేకాదు, దానితో పాటు దేశవిభజన హేతువుగా మతకల్లోలాల హింసాకాండ జరిగి చరిత్రలో కనివిని ఎరుగని పద్ధతిని భారీయెత్తున ప్రజలు దేశంలోకి ప్రాణాలరచేత పెట్టుకొని వలస వచ్చారు. పశ్చిమ పాకిస్థాన్‌నుండి వస్తున్న ముస్లిమేతర కాందిశీకులను ఆహ్వానించుకొని వారికి సహాయం, పునరావాస సౌకర్యాలు కల్పించాల్సిన గురుతరసమస్య భారత ప్రభుత్వాన్ని ఎదుర్కొన్నది. ఈ సందర్భంలో పరీక్షలకు నిలిచి భారత సేన బ్రహ్మాండమైన సహాయతా కృషి నెరపింది. ఆసహాయంతో మూడు నెలల్లో దాదాపు 10 లక్షలమంది మనదేశానికి వలస వచ్చారు.

చెమటోడ్చి కష్టించి తాముసంపాదించుకున్న స్థిరభరాస్తులన్నింటిని వదిలి నానాయాతనలూపడి నిర్వాసుతై సరిహద్దులుదాటివచ్చిన కాందిశీక సందోహానికి పునరావాసం కల్పించేందుకు భారత ప్రభుత్వం ధైర్యస్థయిర్యాలతో కృషి చేసింది.

వచ్చిన కాందిశీకులకు ఆహార, వస్త్ర, నివాస సౌకర్యాలు లభించేట్లు చూశారు. చాలామందిని కాందిశీక శిబిరాలలో ఉంచారు ఈ శిబిరాల్లో అన్నిటికన్న పెద్దది కురుక్షేత్ర శిబిరం - దాని వైశాల్యం 9 చదరపు మైళ్ళు, అందులో ఒకసారి 30 వేల పైచిలుకు కాందిశీకులు కాలం గడిపారు. మొత్తంమీద 200 సహాయతా శిబిరాలు ఏర్పాటై 1200000 మంది కాందిశీకులకు ఉచితముగా భోజనానికి,కట్టువస్త్రాలకు, విద్యా ఆరోగ్యములకు సౌకర్యాలు కల్పించబడ్డాయి.

కాస్త ఆగుర్దా పరిస్థితులు సర్దుకొని అందోళనతగ్గినతర్వాత కాందిశీకులు తమజీవనోపాధులకు మార్గాంతరాలు ఆలోచించ ప్రారంభించారు. ఇందువల్ల వారి సహాయ పునరావాసాలకు ప్రభుత్వం జరుపవలసి కృషి భారం కొంత తగ్గినట్లయింది. ఈమత కల్లోలాలవల్ల అనాథలైన ఆడువారు, పిల్లలు ముదుసలులు, వికలాంగులు వారిమీద ఆధారపడిన వారిపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొంది. ఇందువల్ల ఢిల్లీలోను ఇతర రాష్ట్రాల్లోను కొన్ని వ్యవస్థలు ఏర్పాటై ఈ అనాథకాందిశీకుల పిల్లలవిద్యకు వారి జీవనోపాధికనువైన వృత్తుల శిక్షణకు అవకాశాలు కల్పింపబడ్డాయి. ఇప్పుడిటువంటి వ్యవస్థలు 32 పనిచేస్తున్నాయి, వీటిలో 22 వేల మంది అనాథ కాందిశీకులపట్ల శ్రద్ధకనబడుతున్నది. ఈ వ్యవస్థలకు ప్రఖ్యాత ప్రయివేటు సంస్థలు గాని, ప్రభుత్వంగాని నిర్వహిస్తున్నవి కాని ఖర్చులన్నీ కేంద్రమే భరిస్తున్నది. తమ బంధువులతో పాటు ఉండి జీవించదలిచిన అనాథ, వికలాంగ కాందిశీకులకు జీవనభృతి ఇవ్వబడుచున్నది.

అసలు యీ కాందిశీక సమస్య యథార్థ స్వరూపాన్ని అవగాహన చేసుకోడానికి 1948 అక్టోబరులో నిర్వాసుల ప్రత్యేక జనాభాలెక్కలు తయారయ్యాయి. ఈ లెక్కల ప్రకారం పశ్చిమ పాకిస్థాన్‌నుండి మనదేశానికి వచ్చిన కాందిశీకుల సంఖ్య 50 లక్షలని అందులో సగం మంది గ్రామీణులు, మిగిలిన వారు పట్నవాసులని తేలింది. ఈ లెక్కలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ భూములిచ్చి, ఇండ్లు కట్టించి యిచ్చి లేదా గ్రామీణ పట్నప్రాంత ఋణాలంటూ ఇచ్చి అనేక రీతుల కాందిశీకులకు పునరావాసం కల్పించేందుకు చర్యలు తీసుకోడం ప్రారంభమైంది. ఈ బ్రహ్మాండమైన సమస్యను పరిష్కరించడానికి జరిగిన అన్నిరీతుల కృషి, వివిధంగా జయప్రదంగా సాగుతూ వచ్చినదో యీ దిగువన వివరింపబడుతున్నది. నష్టపరిహారం యివ్వడానికి జరుగుతున్న సర్వతోముఖకృషి కూడా పూర్తిగా కొనసాగితే త్వరలో కొన్ని సంవత్సరాలలో యీ కాందిశీకులంతా మనదేశ జనాభాలో లీనమైపోయి, దేశ ఆర్థిక విభాగంలో భాగమైపోగలరు.

కాందిశీకులకు భూములు

కాందిశీకులుగా వచ్చిన రైతులకు పంజాబ్, పెప్సు రాష్ట్రాల్లోని కాందిశీక భూములు, సాగుకు తేబడిన బంజర్లు, అడవులు కొట్టివేయగా లభించిన పొలాలు ఇవ్వబడ్డాయి. పశ్చిమ పంజాబ్‌లో భూములున్న వారికి యీ భూములు క్వాసీ-పర్మనెంట్ ప్రాతిపదిక మీద ఇచ్చారు. ఎద్దులు, వ్యవసాయ పరికరాలు, విత్తనాలు, పశుగ్రాసం వగైరా కొనడానికి వీరికి ఋణరూపేణా ఆర్థిక సహాయం జరుపబడింది. ఈస్కీము క్రింద 4.77 లక్షల మందికి 24.55 లక్షల ఎకరాలు ఇచ్చారు; 39 వేల మంది నిర్వాసులు వారి ఇష్టంపైనే పంజాబ్, పెప్సుల్లో కౌలుదార్లుగా స్థిరపడ్డారు. ఇతర రాష్ట్రాల్లోకూడా మరో 58 వేల కుటుంబాలు భూములను సాగుచేసుకుంటూ నివసిస్తున్నారు. వీరందరి ఋణాలుగా కేంద్రం దాదాపు 10 కోట్ల రూపాయలు వెచ్చించింది. పెప్సుల్లో యీ ఋణాలు బావుల నిర్మాణానికి, విద్యుచ్ఛక్తితో నీరుతోడే పంపుల కోసం, ట్రాక్టర్ల క్రయానికి కూడా ఇచ్చారు. ఆర్థిక సహాయం అవసరమైన కమ్మర్లు, వడ్రంగులు మున్నగు గ్రామ వృత్తుల వారగు కాందిశీకులకు కూడా చిన్న ఋణాలులభించాయి.

పట్టణాల్లో పునరావాసం

గ్రామీణ కాందిశీకుల పునరావాసంకన్న, పట్నవాసకాందిశీకుల పునరావాస సమస్య మరింత సంక్లిష్టంగా తయారైంది. వీరందరికీ నివాసస్థలం చూసే నిమిత్తం తూర్పు పంజాబు ఇతర రాష్ట్రాలలోని నగరాల్లో కొత్త విస్తరణలు జరిపి, కొత్త కాలనీలే నిర్మించాల్సి వచ్చింది. మన దేశంలో పట్టణాలందు యీ వలస ప్రారంభంకాక మునుపే, ఉన్న జనాభాకు వసతి చూపించడం ఒక కష్టంగా ఉంటే యీ కాందిశీకులకుకూడా వసతి చూపించడం ఇంకెంతో కష్టసాధ్యమైందని వేరే చెప్పనక్కరలేదు. రెండవ ప్రపంచ యుద్ధకాలములో జనాభా పెరుగుతూనే ఉన్నప్పటికీ, గృహ నిర్మాణాలు మాత్రం ఆగిపోయాయి. ఈ కాందిశీక వలసతో యీ గృహసమస్య ఇంకా క్లిష్టతరమైంది. మన దేశంనుండి వెళ్ళిపోయిన ముస్లింల ఇళ్ళలో యీ కాందిశీకులకు స్థలం చూపుదామా అంటే, ఆ ఇళ్ళు పట్నవాసపు కాందిశీకులకైనా పూర్తిగా సరిపోవు. అందుకని ఇక ప్రభుత్వమే సొంత బాధ్యతమీద 155000 ఇండ్లు, కాందిశీకులు తమకందే సహాయంతో 45000 ఇండ్లు కట్టడానికి తలపెట్టబడింది. బొంబాయిలో మాత్రము యీ ఆర్థిక సంవత్సరంలో యింకా కొన్ని ఇళ్ళ నిర్మాణం ముగియవలసిఉంది. కాగా మిగిలిన నిర్మాణమంతా దాదాపు పూర్తిఅయి, 10 లక్షల మంది నిర్వాసులకు వసతి సౌకర్యాలు చూపబడ్డాయి- ఈ ఇళ్ళ నిర్మాణానికి 58 కోట్లు ఖర్చు అయింది- ఈ గృహనిర్మాణ కార్యక్రమంవల్ల 19 కొత్త నగరాలు,136 కొత్త కాలనీలు, తగినపాఠశాలలు, ఆసుపత్రి, దుకాణాలు, ఇతర పౌర సౌకర్యాలన్నింటితో ఏర్పడ్డాయి.

లాభసాటియైన జీవనోపాధి

పట్టణప్రాంతాల్లో కాందిశీకులకు లాభసాటిగాఉండే జీవనోపాధిని చూపడం కష్టం.ప్రభుత్వశాఖల్లోను, ప్రయివేటు కంపెనీల్లోను, సాధ్యమైనంతవరకు యీ కాందిశీకులకు ఉద్యోగాలు చూపించడంకాక,వారే కొన్ని వ్యాపారాలు ప్రారంభించి ఏవైనా వృత్తుల్లో దిగి, పొట్టపోసుకోవడానికి అనువుగా ఋణాలు ఇవ్వబడ్డాయి. ఈరకంగా ఋణాలు ఇవ్వడము ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలంలో కూడా సాగించాలని ఇందుకు 147 లక్షలను కేటాయించారు. కాందిశీక నగరాలు, కాలనీలలో నిరుద్యోగ తీవ్రతను తగ్గించేందుకు మీడియం, చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పబడ్డాయి.

అధిక సంఖ్యలో కాందిశీకులు నివసిస్తున్న ఇతరప్రాంతాల్లోకూడా ఇటువంటిచర్యలే తీసుకోబడ్డాయి- సైకిళ్ళు, విద్యుచ్ఛక్తి పరికరాలు, ప్లాస్టిక్ సామాన్లు మున్నగు పరిశ్రమలకు సంబంధించిన 39 స్కీములను 167 లక్షలఖర్చు మంజూరీతో పశ్చిమ,తూర్పుప్రాంతాల్లో స్థిరపడిన కాందిశీకులకోసం చేపట్టబడ్డాయి.

సాంకేతిక, వృత్తిశిక్షణలు

ఈ రకంగా వివిధవృత్తుల్లో, వ్యాపారాల్లో మనదేశానికి వచ్చిన కాందిశీకులందరికీ జీవనోపాధి చూపడం అసాధ్యమైపోయి కొందరిని ఉత్పాదకరంగంవైపునకు మళ్ళించడంజరిగింది- ఇందుకుకూడాఆయా వృత్తుల్లో, కళాభిజ్ఞతనుసాధిస్తూ పనితనం అలవడేవరకూ తగినశిక్షణఇవ్వబడింది; తర్వాతవారు ఆయా వృత్తులకుచెందిన పరిశ్రమల్లో చేరిపోయేస్థాయికివారిని తేవడంజరిగింది- వివిధ వ్యాపారాలు, వృత్తుల్లో యీ కాందిశీకులకుశిక్షణ నిచ్చేకేంద్రాలు ప్రస్తుతం 147 ఉన్నాయి- 1956 మార్చి ఆఖరువరకు లెక్కజూస్తే 75 వేల మంది కాందిశీకులు శిక్షణ పొందారు, 6 వేల మంది పొందుతున్నారు- ఈస్కీముల క్రిందద్వితీయ ప్రణాళికలో 192 లక్షలు కేటాయింపబడ్డాయి.

విద్యా సౌకర్యాలు

మొదటినుండీకూడా కాందిశీకుల పిల్లల విద్యావిషయమై ప్రభుత్వం ఆలోచిస్తూనేవచ్చింది- ఆ పిల్లలకు విద్యలేమి ఏర్పడరాదని తగినశ్రద్ధ తీసుకున్నారు- అందువల్ల ప్రతి కాందిశీక శిబిరంలోను బాలురకు, బాలికలకు ప్రాథమిక మాధ్యమిక పాఠశాలలు ఏర్పాటుచేశారు,కాందిశీకులనుండే టీచర్లనునేశారు- కాందిశీకులు పట్టణాల్లో స్థిరపడినచోట్ల ఎక్కడా ప్రత్యేకవిద్యాసంస్థలు నెలకొల్పలేదు- ఉన్నవిద్యాసంస్థలలోనే కాందిశీకులపిల్లలను చేర్చడానికి అవకాశాలు ప్రోత్సహింపబడ్డాయి. పాఠశాలలు కళాశాలల్లో షిఫ్టుపద్ధతి అమలు జరుగుతున్నది- విదేశాల్లో ఉన్నతవిద్యల నార్జించడానికి పూనుకొనే కాందిశీకవిద్యార్థులకు ఉచితంగా ఆర్థికసహాయం జరుపబడింది. ఫ్రీషిప్పులు, నగదుగ్రాంటులు,స్టయిపెండ్లు, ఋణాలుమున్నగురూపాల్లో కాందిశీక విద్యార్థులకు ఆర్థిక సహాయం జరిగింది- సమర్థులై పోస్టుగ్రాడ్యుయేట్‌కోర్సులు చదవేవిద్యార్థులకు నెలకు రు 40 లు స్టయిపెండ్లు ఇవ్వబడ్డాయి- సాంకేతిక, వృత్తి విద్యాశిక్షణ పొందేవారికి నెలకు రు 30 నుండి 60 వరకు స్టయిపెండ్లు ఇచ్చారు- కాందిశీక విద్యార్థులను చేర్చుకున్న విద్యాసంస్థలు వాటిఉదనపు నిర్మాణాలకు పరికరాలకుగాను ప్రభుత్వంనుండి ఆర్థికసహాయం పొందాయి- 1955-56 ఆర్థిక సంవత్సరాంతానికి విద్యాసంస్థలకు సహాయంగా 96 లక్షలు, విద్యార్థులకు స్టయిపెండ్లుగా 575 లక్షలు చెల్చింపబడినట్లు లెక్కతేలింది- ద్వితీయ ప్రణాళికలోకూడా యీ ఆర్థిక సహాయతీవ్రతకు 374 లక్షలు కేటాయింపబడ్డాయి.

నష్టపరిహారం

ఈ పునరావాస కార్యక్రమానికి నష్టపరిహార ప్రదానంతో భారత వాక్యం చెప్పవచ్చు. పాకిస్థాన్‌లో వారు వదలివచ్చిన సిరాస్తికి తగిన నష్టపరిహారం కాందిశీకులకు ముట్టజెప్పితేతప్ప పునరావాసకార్యక్రమం సంపూర్ణంకాదని పినాడో గుర్తింపబడింది- అందుకు 1953 లో భారత ప్రభుత్వం నష్ట పరిహారప్రదానాన్ని సిద్ధాంతరీత్యా ఆదేశించింది- ఇండియాలో ముస్లింలువదలివెళ్ళిన కాందిశీకఆస్తి అమ్మకంవల్ల వచ్చేధనం నుండి, కాందిశీకులకోసం ప్రభుత్వం నిర్మించిన ఆస్తులరూపంగాను, వారికిచ్చిన అనేకతరహాల ఋణాల పద్ధతినియోనష్టపరిహారం ఇవ్వబడగలదు. 1956 మే ఆఖరుకు నష్టపరిహారంగా 30.75 కోట్లరూపాలను 100582 మంది కాందిశీకులకిచ్చారు- వితంతువులు, అనాథలు, కాందిశీక వ్యవస్థల్లోఉంటూ జీవిస్తున్నవారు, వికలాంగులు, మైనర్లు, క్షయపీడితులు; కేన్సర్ బాధితులుమున్నగు తప్పనిసరి తరహాలవారికి నష్టపరిహారంఇవ్వడం ప్రాధాన్యం చూపబడింది.

జాతీయ క్రమశిక్షణ పథకం

దేశ విభజనమూలంగా కాందిశీకుల్లో దెబ్బతిన్న ఆత్మవిశ్వాసం, జీవితగమనలక్ష్యం మున్నగువాటిని దిద్ది వారిలో క్రమశిక్షణ, విశ్వాసం సంస్పృష్టించేందుకు 1954 లో జాతీయ క్రమశిక్షణపథకం ప్రవేశపెట్టబడింది- మొట్టమొదట దీన్ని పూర్తిగా కేంద్ర పునరావాసశాఖ నిర్వహించే వ్యవస్థల్లో అమలుజరిపి చూశారు- తీరా యీపథకం విజయవంతమౌతున్నదని గమనించి ఢిల్లీ, బొంబాయి, సౌరాష్ట్ర, పశ్చిమ బెంగాల్‌లకువిస్తరించారు.

ఒక్క నష్టపరిహారం విషయంలో తప్ప పశ్చిమపాకిస్థాన్‌నుండి వచ్చిన కాందిశీకుల పునరావాసకృషి దాదాపు పూర్తిఅయినట్లే. కానీ దేశవిభజనజరిగి తొమ్మిది సంవత్సరాలైనప్పటికీ తూర్పుపాకిస్థాన్‌నుండి కాందిశీకుల రాకమాత్రం తగ్గకుండా పెరుగుతున్నందున యీ తూర్పుపాకిస్థాన్ కాందిశీకుల పునరావాస వ్యవహారం కేంద్రానికి ఒకపెద్దసమస్యగా తయారైంది- శిబిరాల్లోనో వ్యవస్థల్లోనో 2.90 లక్షల కాందిశీకులున్నారు- 388000 కుటుంబాలకు పొలాలుయిచ్చి స్థిరపరిచారు- ప్రభుత్వం ఇచ్చినసహాయంతో కాందిశీకులే గ్రామాల్లోనూ పట్టణాల్లోను కలిసి దాదాపు 3 న్నర లక్షల గృహాయూనిట్లను నిర్మించుకొన్నారు 22 వేలమందికి వృత్తి విద్యాశిక్షణ ఇచ్చారు, జంకా 3 వేలమంది శిక్షణలోఉన్నారు. 68 వేల కుటుంబాలకు ఏవోవ్యాపారాలు చేసుకోడానికి ధనసహాయంచేశారు- 1956 మార్చి ఆఖరుకు లెక్కజూస్తే ఇటు తూర్పుపాకిస్థాన్‌నుండి అటుపశ్చిమపాకిస్థాన్‌నుండి మన దేశానికివచ్చిన కాందిశీకుల పునరావాసం నిమిత్తం 287.15 కోట్లు ఖర్చుచేయబడినట్లు తేలింది.





పిల్లలదుర్వర్తన-కుటుంబనియంత్రణ

లక్ష్మణ్ ప్రసాద్ మరియు లతిక ఘోష్

కుటుంబ నియంత్రణ (పథకము) సమస్య యిటీవల ప్రజల దృష్టిని బాగా ఆకర్షించినది. మన ప్రభుత్వముకూడ దీనికి తగుప్రాముఖ్యము నిస్తున్నది. కుటుంబ నియంత్రణ అంటే భారతదేశానికి క్రొత్త ఏమీ కాదు. స్వచ్ఛంద సంస్థలు గత 20 సంవత్సరాలుగా యీ ఉద్యమాన్ని నిర్వహిస్తున్నవి. అయితే, ఈ రంగములో శిక్షితులైనవారు కొరవడటం, డబ్బు లేకపోవడం వలన ఆ సంస్థలు సాధించిన అభివృద్ధి సంతృప్తికరంగా లేదు. భారతదేశంలో సంతాన నియంత్రణ ఉద్యమం యింకా శైశవ దశలో ఉంది- కొద్దిమందికే అది పరిమితమై ఉంది. అదుపు లేకుండా జనాభా పెరుగుదల ప్రస్తుత విధంగా కొనసాగుతుంటే, గ్రామ మరియు పట్టణప్రాంతాలలో సాంఘిక, ఆర్థిక, మానసిక సంబంధమైన అనేక సమస్యలు తలెత్తగలవు. చాల ప్రమాదకరమైన కార్యకలాపాలకు దారితీసేటట్లు తీవ్రసాంఘిక ఉద్రిక్తత తలెత్తవచ్చునుకూడ. ఈ అభిప్రాయంతోనే భారతప్రభుత్వం జనాభా నిరోధ విధానాన్ని ప్రథమ పంచవర్ష ప్రణాళికలోనే చేర్చినది. ద్వితీయ పంచవర్ష ప్రణాళికా కాలములోకూడ త్వరితగతిని పెరిగిపోతున్న జనాభాను అరికట్టడానికి రు. 3 కోట్లు కేటాయించబడినవి.

పెద్ద కుటుంబానికీ, పిల్లలు చెడుమార్గాలను పట్టడానికి మధ్యగల సంబంధాన్ని, పిల్లలు సక్రమ తీరులో అభివృద్ధిచెందేటట్లు దోహదము చేయడానికి కుటుంబ నియంత్రణకు గల సంబంధం ఈ వ్యాసములో వివరించబడును. చెడుమార్గాన పడిన పిల్లలంటే, దొంగలు, నేరస్థులు, చెడువారితో సంబంధాల్ని పెంచుకొనేవారు, ఎల్లప్పుడూ పెద్దల మాటల్ని పెడచెవిన [illegible] అర్థం- సంఘవిద్రోహిగా ఎలా అభివృద్ధిచెందుతాడు; సమాజ శ్రేయస్సువల్ని ఎలాభంగం చేస్తాడు; అనే విషయాన్ని కూడ గమనించాలి. ప్రవర్తనకు సంబంధించిన సమస్యలు ముఖ్యంగా మూడనీ-సాంఘిక, జీవశాస్త్ర, ఆర్థిక అంశాలనీ-సాంఘిక శాస్త్రవేత్త లంటారు. ఇవిగాక ఈ దుర్వర్తనకు దారితీసేవి మరెన్నో కారణాలున్నవి. తలితండ్రుల శ్రద్ధ తక్కువ కావడం వలన ప్రతి శిశువూ వాంఛించే అవసరాలు తీరకపోవడం, గృహవసతి సరిగా లేకపోవడం, కుటుంబ వాతావరణం అనారోగ్యకరంగా ఉండటం లేక కుటుంబంలో అవినీతి ఉండటం, దారిద్ర్యం, విద్యావిహీనత, శారీరక మానసిక లోపాలు, చెడు స్నేహితులు, అనాంఛనీయమైన ఉద్యోగం, అసంతృప్తికరమైన పని పరిస్థితులు కూడ పిల్లలదుర్వర్తనకు దోహదం చేయగలవు. అన్నిటి కంటె ఆర్థిక విషయం చాలముఖ్యమైనదని పేర్కొనబడుతుంది.

నేరాలను ప్రేరేపించడానికి గృహ ఆర్థిక వ్యవస్థ చాల ముఖ్యమైన పాత్రను వహిస్తుంది. దారిద్ర్యం, వ్యక్తిని లెక్కచేయని శీలం, నేరతత్వం తదితర చెడుగుణాల్ని కల్గించగల్గు. అది మానవుని వస్తు సంబంధమైన అవసరాలకు అవరోధం కల్గించి అవి అనుభవించే వారితో మానసికస్థాయికి వచ్చేటట్లు సాంఘిక కార్యాల్ని నిబంధనల్ని వ్యతిరేకించేట్లు చేస్తుంది. దారిద్ర్యమే నిజాయితీని తప్పడానికీ, నేరాలు చేయడానికి దోహదం చేస్తుందనీ, దుర్వర్తనకుదిగిన బాలురలో సగానికిపైగా పట్టివారేననీ కైరిల్‌బర్టు అనే లండన్ పరిశోధకుడు పేర్కొన్నాడు. లండన్‌లోని సంస్కరణ పాఠశాలలోని పిల్లలలో 72 శాతంకంటే బీద కుటుంబాలకు చెందినవారే ఉన్నారు. నిరుద్యోగం, తనపై ఆధారపడిన సంఖ్య చాల ఎక్కువగా ఉండడం మున్నగు అంశాలుకూడ నేరాల పెరుగుదలను హెచ్చించును. ఫలితంగా సచ్చేతరంలో దారిద్ర్యం మరింత పెరిగి పిల్లల శీలంపై మరింత ప్రభావాన్ని వేస్తుంది.

చెడువర్గానకు లోనయిన పిల్లలు సగటున 6, 8 వరకు పిల్లలుగల పేద కుటుంబాలకు చెందినవారని ఇ. గ్లూయిక్ అనే పరిశోధకుడు గమనించాడు. భారతీయులలో పెద్ద కుటుంబాలే సహజంగా కనిపిస్తాయి. ఆరు, ఏడుగురు పిల్లలు ఉండటం జరుగుతుంది. ఐరోపా దేశాలలో చాల తక్కువమందే పిల్లలుంటారు. చాల మంది పిల్లలుండటం అంటే యింటి యజమానికి ఆర్థికంగా చాల భారం కలగడమేగాక పిల్లల పట్ల శ్రద్ధతగ్గి, కుటుంబ ఉద్రిక్తత పెరుగుతుంది.

బీద కుటుంబాలు అధిక సంతానం మరింత విషమ పరిస్థితిని సృష్టించగలవు. బొంబాయిలోని 4 శతి ప్రజలే తక్కువమంది పిల్లలతో గృహ కలహాలు లేకుండా ఉన్నారు. చాల మంది పిల్లలున్న యిండ్లలో ఈ విషయమై చాల అనారోగ్యకరమైన వాతావరణం తలెత్తినది. అన్ని వయస్సులలోని బాలబాలికలందరూ ఒకే గది గల యింటిలోఉంటే క్రమవర్తన కష్టసాధ్యం. సున్నితత్వం అసాధ్యం లైంగిక సంబంధాలలో బాల్యదశలోనే నిమగ్నమవ్వడం నివారింపశక్యంకాదు. అట్టి పరిస్థితులలో లైంగికాంశాలపై బాల్యంలోనే ఎక్కువ విషయాలు తెలుసుకోవడం లైంగిక సంబంధమైన చెడుపనులు సామాన్యంగా సంభవిస్తుంటాయి. ఈ విధంగా దారిద్ర్యము, అధిక సంతానం, యింటిలో వినోద కాలక్షేపానికి సౌకర్యాలు లేకపోవడము పిల్లలు దుర్వర్తనలకు లోనుఅవడానికి దోహదం చేస్తున్నవి.

అందువలన ఈ సమస్యను యీ విధంగా క్లుప్తీకరించవచ్చును;కుటుంబ సభ్యుల సంఖ్య తక్కువగానుంటే, ధనార్జన చేసేవానిపై ఆర్థిక సంబంధమైన భారం తక్కువగా ఉండి, కుటుంబం సుఖజీవనాన్ని గడపడానికి దోహదం చేస్తుంది.

ఆకలి, శారీరక బాధ ఫలితంగానే పిల్లలు యిల్లు విడచి, దొంగతనాలకు, భిక్షానికి దిగుతారని చెప్పబడుతుంది. గృహ పరిస్థితి అధ్వాన్నముగా ఉంటేకూడ సున్నితమైన బాలుడు యిల్లు విడచి దుర్వర్తనలకు లోనవవచ్చును.

కోరని పిల్లల వలనకూడ దుర్వర్తన పెరుగుతుంది. దంపతులకు, వారు కోరినంతమందికంటె ఎక్కువ మంది పిల్లలు కల్గితే, అవాంఛనీయమైన పిల్లలపట్ల తగు శ్రద్ధను తలితండ్రులు చూపరు. అట్టి పిల్లలు తరచు తలిదండ్రులకు ఎదురుతిరిగి సంఘవిద్రోహక చర్యలకు దిగుతారు.

ఎదురుతిరిగేస్వభావం, దుర్వర్తనలకు దిగిన పిల్లలకు పునరావాసం కల్పించి, వారిని సంస్కరించడానికి తగు విద్యను గరపాలనీ, దీనికి పిల్లల కోర్టులు, సంస్కరణగృహాల సహాయాన్ని గైకొనాలనీ సంఘ సంస్కర్తలందరూ చెబుతారు.

పిల్లలకు బాల్యంనుండే చక్కని అభ్యాసాలు అలవడేటట్లు చేయడం అవసరమని మానసిక శాస్త్రవేత్తలు అంటారు. బాలకార్మికుల విషయములో నిర్దయ చూపబడకుండా నిరుద్యోగం విషయమై ఆర్థిక రక్షణను కల్పిస్తే, కుటుంబాలలో సుఖజీవనం పెంపొందించబడి, పిల్లలలో దుర్వర్తన తగ్గుతుంది.

పిల్లలు పాఠశాల జీవనానికి అతుక్కునేటట్లు తలిదండ్రులు శ్రద్ధగైకోవాలి. పిల్లలు విరామకాలాన్ని క్రీడాకేంద్రాలు, పార్కులు, క్లబ్బులు, పఠనమందిరాలు మున్నగు వాటిలో గడపాలి.

పిల్లలలో దుర్వర్తనను తగ్గించడానికి కుటుంబ నియంత్రణ ఎంతగానో తోడ్పడుతుంది. సమాజాన్ని బలహీనపరచడానికి ప్రస్తుతం అనేకమంది బలహీనులు, అసాంఘిక శక్తులు, బాధ్యతారహితంగా ప్రవర్తించే పౌరుల సంఖ్య పెరుగుతున్నది. చిన్న కుటుంబమైతే, తమ పిల్లలకు ఆహారం, బట్టలు, ఆశ్రయము, విద్యను యిచ్చి, దుర్వర్తనకు లోబడకుండా చేస్తుంది. అందు శాంతి, సంతృప్తి, సుఖజీవనము ఉంటాయి. దేశ సంపదల్ని మించిపోయేటట్లు అధికంగా జనాభా పెరిగిపోతుండటందృష్ట్యా యిటీవలగా భారతప్రభుత్వం కుటుంబ నియంత్రణ అవసరమంటూ పెద్ద యెత్తున ప్రచారం సాగిస్తున్నది. దీనికై దేశమంతటా అనేక కుటుంబ నియంత్రణ క్లినిక్‌లు నెలకొల్పబడినవి అవి దేశప్రజలు దారిద్ర్యం, అనారోగ్యం, పోషణ లోపాల నుండి దూరమయ్యేటట్లు దంపతులకు సంతాన నిరోధంపై సలహాలనిస్తుంది.

సంతాన నిరోధం విషయమై ప్రజలకు విజ్ఞానాన్ని గరపడానికి పెద్ద ఎత్తున ప్రచారం జరగడం అవసరము. కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు జయప్రదం కావడానికి ప్రజాసహకారం అవసరం. ప్రజల ఆర్థిక, సాంఘిక పరిస్థితుల కనుగుణంగా కుటుంబ సంక్షేమానికి దోహదం చేసేటట్లు సలహాలు యివ్వబడుతాయి.

ఈ సమస్య చాల విస్తృతమైనది కాబట్టే యిప్పటి వరకూ ఈ విషయంలో జరిగిన ప్రయత్నాలు మహాసముద్రంలో ఒక నీటిబొట్టు లాటివి. చాల కుటుంబాలు యీ కార్యక్రమం క్రిందికి వచ్చేటట్లు చేసినగాని, యీ విషయమై మన ప్రయత్నాలు తగు ఫలితాల నివ్వవు.

పర్వతప్రాంతంలో సంక్షేమ కేంద్రం

రత్నప్రభారాయ్

హిమాలయ పర్వతాల సమీపాన గల తెహ్రి-గార్వాల్ ప్రాంతంలో కొన్ని ఇండ్లు కనిపిస్తాయి. అక్కడ ఒక 150యిండ్లతో చుప్రాయిలి అనే గ్రామం ఉంది. తెహ్రి-గార్వాల్‌లోని సంక్షేమ విస్తరణ ప్రాజెక్టు కేంద్రాన్ని చూడడానికి నరేంద్రనగర్ నుండి బాంబాకు రోడ్డుగుండా పోతుండగా "శిలా కళ్యాణ కేంద్రం,చుప్రాయిలి" అనే బోర్డు చూసి ఆశ్చర్యపోయాను. అక్కడ గ్రామంలోని స్త్రీలు, పురుషులు, పిల్లలు అందరికీ బేసిక్ విద్య' మనోరంజనం, వైద్య సహాయము కల్పించబడుతున్నవి. బాల్వాడీలో సుమారు 30 మంది పిల్లలున్నారు. కొందరు పిల్లలు ఆ కేంద్రానికి రెండు, మూడు మైళ్ళ దూరాన గల గ్రామాలనుండి వచ్చి ఆ కేంద్రములో చేరారు. 1956 జనవరి నుండి ఏప్రిల్ వరకూ సుమారు 600 మంది ప్రజలకు ఈ కేంద్రంలో వైద్య సహాయం చేయబడింది. గ్రామసేవిక ప్రసూతికేసుల్ని చేపట్టినదికూడ.

చుప్రాయిలి కేంద్రం ఏవిధంగానూ ఆదర్శకేంద్రం కాదు. కాని కొండప్రాంతాలలో ఎదురయ్యే అనేక యిబ్బందుల్ని దృష్టిలో ఉంచుకొంటే, ఏవిధమైన సంక్షేమ కృషి అయినా ఆ ప్రాంతంలో కష్టసాధ్యమేనని గమనించవచ్చు. పని వారల శక్తిసామర్థ్యాలు, ఓర్పు, పనిచేయాలనే పట్టుదలకు అవి నిదర్శనములు. త్రాగే నీటి కొరత ఫలితముగా విర్పడే ఇబ్బందులూ ఎన్నదూ సంభవించవు. కొన్నిచోట్ల గ్రామ సేవికలు ఒక బకెట్ నీటికి రెండు నుండి నాల్గుగాల వరకూ చెల్లించవలసి వచ్చేది. అదైనా ఒకోసారి ఒక మైలుదూరంనుండి తేవలసి వచ్చేది- ఈగలు చాల ఎక్కువగా ఉంటాయి. మొత్తం డి.డి.టి. సంతా అక్కడ పోసినా అవి తగ్గుతాయనే నమ్మకం కలగదు.

అక్కడి ప్రజల జీవన స్థాయిలో దారిద్ర్యం, ఆర్థిక మాంద్యం ప్రస్ఫుటమౌతుంటాయి. అజ్ఞానం, నిరక్షరాస్యత, మూఢ విశ్వాసాలతో వాటిని తొలగించజాలము- గోచి గుడ్డలకుకూడ కరువైన ప్రజల్ని ఇండియాలో నేనిక్కడే చూశాను. ఇక్కడి పురుషులు పొలాలలో దున్నుతూ మిగిలిన సమయాన్ని కబుర్లు చెప్పుకోవడంలోనూ, పొగపీల్చడంలోనూ గడిపివేస్తారు. స్త్రీలు మాత్రం లేచిందిమొదలు రాత్రి వరకూ కష్టపడి పనిచేస్తారు.

కొండజాతి స్త్రీ వేకువజామున నే లేచి, కొడవలితో పొలం వెళుతుంది. మధ్యాహ్నం యింటికి వచ్చి కుటుంబానికి వంట చేసి, తిరిగి పొలము వెళ్ళి గడ్డి కోయడం, పశువుల్ని కాయడం, యింటి అవసరాలకు నీటిని తీసుకొనిరావడం, పిల్లల్ని చూస్తుండటం మున్నగు పనులు చేస్తుంది. సాయంత్రం గోధుమల్ని పిండిచేసి మరునాటి భోజనానికి సిద్ధం చేస్తుంది- ఇక్కడి పొలాలలో పంట చాల తక్కువగనుక, ప్రజల దారిద్ర్యం తప్పనిసరి అవుతున్నది. అందువలననే ఈ ప్రాంతానికి చెందిన చాలమంది పురుషులు మైదాన ప్రదేశాలకు జీవనార్థం పోతున్నారు. ఇక్కడ బహుభార్యాత్వము చాల ఎక్కువ. మరో స్త్రీ అదనంగా ఉండటం అంటే, ఒక పనిమనిషి లభించినట్లు. ఒక బాలిక ఐదేండ్ల వయస్సులో ఉన్నప్పుడే పెద్ద ఆడమనిషి చేసే పనులు చేయిస్తారు.వంట కాలంలో బాల్వాడికి చాలమంది బాలికలు రారు.

మందులు అవసరమైనప్పుడు తప్పింది, మా కేంద్రానికి అసలు స్త్రీలు రారు- ఇటీవలనచికిత్సాలయం పట్ల గ్రామస్తులకు కొంత విశ్వాసం ఏర్పడింది. ఈ కేంద్రాలలో లభించే మందులు వారి వనమూలికలంత బాగానే పనిచేస్తాయని వారికి నచ్చజెప్పడానికి గ్రామసేవిక చాల శ్రమపడింది. శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉంది. చాలమంది అసలు ఈ విషయంలో శ్రద్ధ గైకొనరు-చాల మంది పురుషులు సంవత్సరాలతరబడి బయటప్రదేశాలలో ఉంటుండటము వలన వివాహిత స్త్రీలలో అక్రమ సంతానం ఎక్కువగా ఉంటుంది.

కోట్‌లోని మా కేంద్రం చాల మంచి స్థితిలో ఉంది. అక్కడి పురుషులలో చాలమంది మాజీ సైనికులు. వారు సైనిక జీవనాన్ని విడచి వచ్చిన తరువాత తమ గ్రామ పరిస్థితుల్ని బాగుచేసుకోవాలనే వాంఛలో ఉంటారు. మా కార్యక్రమాల్ని వారు ఆహ్వానిస్తారు. కాని యిక్కడకూడ స్త్రీలు మా కేంద్రానికి రారు.

కొండజాతి యువతులకు తగు శిక్షణ యిస్తే, వారు మామూలు యువతులంతవిజ్ఞతను కనబరుస్తారనడానికి రామేశ్వరి, పరమేశ్వరీల విషయాన్ని గమనించవచ్చు. వారు గీతను చదవడం నేర్చుకోవడానికి చంబాకెడ్ క్రాస్ కేంద్రానికి వచ్చారు. వారిప్పుడు కుట్టుమిషన్ పని, సూలు వడికే పని చేస్తున్నారు. ఈకొండజాతి ప్రజలు అభివృద్ధిచెందే సమయం వస్తున్నదని ఆశించవచ్చు.

★ వారఫలములు ★

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

23-9-1956 ఆదివారమునుంచి 29-9-56 శనివారము వరకు.

గ్రహగతి: వృషభములో కేతువు - కర్కటకములో శుక్రుడు - సింహములో గురుడు - కన్యలో బుధ, రవులు. వృశ్చికములో శని, రాహువులు - కుంభములో కుజుడు. మేష, వృషభ, మిథున, కర్కటకములలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈవారము సుఖముతో ప్రారంభమయి అనారోగ్యముతో అంతమవుతుంది- సంపత్ప్రదమైనకాలము. శుభయోగము కొనసాగుతుంది. కార్యజయం ఒనగూడుతుంది- విలువగల సొమ్ములుకొంటారు. శత్రువులు నాశమైపోతారు. కాని పొరపాటు దుఃఖమునుఉంటవి. 27, 28 తేదీలు మంచివి.. అశ్విని-విచిత్ర వస్తులాభం 24 బంధుదర్శనము సుఖభోజనము- ఇష్టమిత్రగోష్ఠి కామచింత- 28 బంధుదర్శనము ధనలాభము- భరణి-రాజకీయ వ్యవహారభీతి- 24 బంధుదర్శనము మధురపదార్థభక్షణము- 25 ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము- 29 ఇష్టమిత్రగోష్ఠి స్వేచ్ఛా విహారము. కృత్తిక-రాజకీయ వ్యవహారాటంకము 25 బంధుదర్శనము అధికవ్యయము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 29 బంధుదర్శనము అన్యస్థలనివాసము.

వృషభం:

కృత్తిక 2,3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1,2 పా.

ఈవారమువ్యయముతోప్రారంభమయి లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైనకాలము-కాని వ్యయం ఎడతెగకుండా ఉంటుంది- ధనము నష్టమైపోతుంది. దండగలుతప్పవు. దరిద్రదశ అనుభవించటము, చిత్తచాంచల్యము సంభవించగలవు- భయాందోళనలు మోపుఅవుతవి. 29 వ తేదీమంచిది- రోహిణి-గొప్పవారితోస్నేహము- 25 బంధుదర్శనము అమితాహారభక్షణము. 26 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము- మృగశిర-ఉద్యోగాభివృద్ధి 26 బంధుదర్శనము భోజనమువల్ల నీరసము- ఇష్టమిత్రగోష్ఠి అనవసర ప్రసంగములు.

మిథునం:

మృగశిర 3,4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1,2,3 పా.

ఈ వారము ప్రమోదముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము- సుఖము ఇనుమడించి యుంటుంది- అదృష్టము కలిసివస్తుంది. కాని వ్యయము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. ఆపదసూచనలున్నవి. లోకుల చూపులో చులకనయగుట అనే క్లేశము సంప్రాప్తమవుతుంది. 23, 27, 28 తేదీలుమంచివి. ఆర్ద్ర-వ్యాపారాది ఉద్యోగ మూలక కార్యానుకూల్యము- 26 బంధుదర్శనము ఇతరులవలనశ్రమ 27 ఇష్టమిత్రగోష్ఠి విచిత్ర వస్తుసందర్శనము. పునర్వసు-సంగీత సాహిత్య సరస సల్లాపముల యందాసక్తి- 23 ఇష్టమిత్రగోష్ఠి ఘనకార్యప్రయత్నము. 27 బంధుదర్శనము మృదుమధురపదార్థ భక్షణము ఇష్టమిత్రగోష్ఠి నష్ట ద్రవ్యలాభము.

కర్కటకము:

పునర్వసు 4 పా, పుష్యమి,ఆశ్లేష.

ఈవారము లాభముతో ప్రారంభమయి సుఖాంతమవుతుంది- లాభప్రదమైనకాలము, సంపద్యోగము కొనసాగుతుంది- ఆరోగ్యము మంచిగాఉంటుంది. సుఖము అవిచ్ఛిన్నముగాఉంటుంది. కాని,హాని,భయము ఎడతెగనివ్యయము అనేపీడలుంటవి- 23, 24 తేదీలుమంచివి-పుష్యమి-స్వప్రజ్ఞాకార్యాలోచన. 23 బంధుదర్శనముధనవ్యవహారములో ఆలోచనఇష్టమిత్రగోష్ఠి అరణ్యవస్తుప్రాప్తి. 27 బంధుదర్శనము నీటికి సంబంధించిన వస్తులాభము 28 ఇష్టమిత్రగోష్ఠి శ్వేత వస్తులాభము. ఆశ్లేష- వంచకులైన మిత్రులవల్ల మోసము. 23 బంధుదర్శనము ధనవిషయమై ప్రయత్నము. 24 ఇష్టమిత్రగోష్ఠి సాహస కార్యాచరణము. 28 బంధుదర్శనము సంచారము ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.

ఈ వారము వ్యాకులత్వముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. లాభప్రదమైనకాలము. ఐశ్వర్యయోగము అనుబంధించి యుంటుంది. కానిఆరోగ్యము బాగుండదు. ఇంటాబయటా కలహములు, భీతి, త్రిప్పట సంప్రాప్తమవుతవి. 25, 26 తేదీలుమంచివి. మఘ-ఆత్మబంధు వైష్యమ్యము- 24 బంధుదర్శనము పుణ్యకర్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి కార్యాటంకము- 28 బంధుదర్శనము నాట్యాదర్శనము. పుబ్బ-ప్రాణమిత్ర వైషమ్యము- 24 బంధుదర్శనము సత్పురుష సహవాసము. 25 ఇష్టమిత్రగోష్ఠి ధనలాభము 29 ఇష్టమిత్రగోష్ఠి వినోద క్రీడాసక్తి. ఉత్తర-దుష్ట వార్తాశ్రవణము 25 బంధుదర్శనము అప్రియ వార్తాశ్రవణము- ఇష్టమిత్రగోష్ఠి శుచియైన వస్త్రధారణ- 29 బంధు దర్శనము మురుపు.

కన్య:

ఉత్తర 2, 3,4 పా. హస్త, చిత్త, 1, 2 పా.

ఈవారమువ్యయముతోప్రారంభమయి ప్రమోదముతో అంతమవుతుంది- సంతోష ప్రదమైనకాలము- లాభము అవిచ్ఛిన్నముగాఉంటుంది. సౌఖ్యము ఎడతెగకుండాఉంటుంది- సంపద్యోగము కొనసాగుతుంది- కాని కలహము, దుఃఖము, స్థానచలన లక్షణములుఉన్నవి- 27,28 తేదీలుమంచివి- హస్త-మిత్రజనవశకార్యానుకూల్యము- 25 బంధుదర్శనము కలసివచ్చినపనిచెడుట 26 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము- చిత్త-నూతన కార్యారంభము- 26 బంధుదర్శనము పుణ్యకార్యాచరణ- ఇష్టమిత్రగోష్ఠి మందబుద్ధి.

తుల:

చిత్త 3,4 పా, స్వాతి, విశాఖ 1, 2 , 3 పా.

ఈవారము లాభముతోప్రారంభమయి లాభములో అంతమవుతుంది- లాభముతోపాటు వ్యయముకూడా ఎడతెగకుండా ఉంటుంది- అనారోగ్యము, హాని, మోసపుపనులు, అవమానము, కలహము సంభవించగలవు-23, 29 తేదీలుమంచివి. స్వాతి-యత్నీకృత కార్యసాధనము- 26 బంధుదర్శనము సాధుజన సందర్శనం 27 ఇష్టమిత్రగోష్ఠి చపలత్వము- విశాఖ-స్వాధికారాభివృద్ధి 23 ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలనువినుట- 27 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి చంచలమనస్సు.

వృశ్చికం:

విశాఖ 4 వ పా,అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారముధనప్రాప్తితోప్రారంభమయి వ్యాకులత్వముతో అంతమవుతుంది- సంతోష ప్రదమైనకాలము- ఆరోగ్యము మేలుగా ఉంటుంది- సౌభాగ్యయోగము కొనసాగుతుంది. కాని ధననాశము భయాందోళనలు శత్రుభయము ఆపదసూచనలున్నవి- 23,24,25,26 తేదీలుమంచివి- అనూరాధ-పరిస్థితులుమారుట- 23 బంధుదర్శనము దూరవార్తాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి కార్యము- 27 బంధుదర్శనము సంఘములోగౌరవము 28 ఇష్టమిత్రగోష్ఠి నిర్మలమనస్సు- జ్యేష్ఠ-నీచజనస్నేహము- 23 బంధుదర్శనం కాలాతిక్రమణ భోజనము 24 ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేకజ్వరపీడ- 28 బంధుదర్శనము లాభకారులగు మనుష్యులతో మాట్లాడుట- ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.

ఈవారము నష్టముతో ప్రారంభమయి వ్యయముతో అంతమవుతుంది- లాభప్రదమైనకాలము- శత్రువులు నశించిపోతారు- కార్యజయం ఒనగూడుతుంది-సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది- సంతానమువల్ల మేలుచేకూరుతుంది- కాని హాని, భయము,శోకముసంప్రాప్తమవుతవి. 25,26,27,28తేదీలు మంచివి.మూల-కించిద్ధనలాభము- 24 బంధుదర్శనము రాజజనసల్లాపము- ఇష్టమిత్రగోష్ఠి అన్యసహాయాపేక్ష 28 బంధుదర్శనం ధనలాభము- పూర్వాషాఢ- యత్నీకృతకార్యాలభ్యము, 24 బంధుదర్శనము చతురపండితులతో సంభాషించుట- 25 ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూలత- 29 ఇష్టమిత్రగోష్ఠి కేళీవిలాసము- ఉత్తరాషాఢ-క్రయవిక్రయ మూలకధనలాభము- 25 బంధుదర్శనము కృషి విషయమై ఆలోచన ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము 29 బంధుదర్శనము ప్రయాణము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1,2 పా.

ఈ వారము అనారోగ్యముతో ప్రారంభమయి లాభముతో అంతమవుతుంది- లాభము ఇనుమడించి యుంటుంది- కాని వ్యయము పిడువకుండా ఉంటుంది- కార్యములకు విఘ్నము- ఇనుమడించిన క్లేశము, దరిద్రదశ, హాని సంభవించగలవు- 27,28,29 తేదీలుమంచివి. శ్రవణం-నూతన వ్యాపారప్రయత్నము 28 బంధుదర్శనము అన్యకులజులతో పరిచయము- 26 ఇష్టమిత్రగోష్ఠి అతి నిద్ర. ధనిష్ఠ-ఆకస్మిక రాజసన్మానం, 26 బంధుదర్శనము పుణ్యకథాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి లోండర మాటలు.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పా.

ఈవారము లాభముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది, ఆరోగ్యప్రదమైనకాలమునంతోషము ఎడతెగకుండాఉంటుంది- కానిమధ్య మధ్య అనారోగ్య లక్షణములుకూడా ఉంటవి- క్లేశము, ఖేదము, విరోధము, హానిసంభవించగలవు- 23, 29 తేదీలుమంచివి. శతభిషం-మిత్రజన సహాయము 26 బంధుదర్శనము చోరభీతి, 27 ఇష్టమిత్రగోష్ఠి మందవ్యవహారములు- పూర్వాభాద్ర- విచిత్ర కార్యదర్శనము- 23 ఇష్టమిత్రగోష్ఠి కార్యవైకల్యము. 27 బంధుదర్శనము సత్కథాశ్రవణము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీవివాద.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పా, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము వ్యయముతో ప్రారంభమయి నష్టములో అంతమవుతుంది- సుఖము ద్విగుణీకృతముగాఉంటుంది, కాని సంతాపముకూడా ద్విగుణీకృతముగానేఉంటుంది- అనారోగ్యము, వ్యసనము, కుటుంబపీడ వీటివల్ల దుఃఖము సంభవిస్తుంది- 25,26 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-ప్రయత్నములో కార్యసాధనము 23 బంధుదర్శనము రాజవార్తా ప్రసంగము ఇష్టమిత్రగోష్ఠి ధనవ్యయము- 27 బంధుదర్శనము శుభవార్తాప్రసంగం ఇష్టమిత్రగోష్ఠి ప్రియవస్త్రధారణ- రేవతి-ఆకస్మిక ధనవ్యయము- 23 బంధుదర్శనము ధనాకర్షణ 24 ఇష్టమిత్రగోష్ఠి మనఃకాఠిన్యము- 25 బంధుదర్శనము క్రయవిక్రయ నైపుణ్యము- ఇష్టమిత్రగోష్ఠి యత్నీకృత కార్యసాధనము.

మహిళా శిశు సంక్షేమం

ద్వితీయ ప్రణాళికక్రింద కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి కార్యక్రమాలు

ప్రథమ పంచవర్ష ప్రణాళిక క్రింద రూపొందించిన సాంఘిక సేవా కార్యక్రమాలలో దిక్కులేని అనాథలకూ, సాంఘికంగా దుర్గతి పాలైఉన్న వర్గాలకూ సంరక్షణ, సహాయం అందజేయడానికి అనేక పథకాలు పొందుపరచబడ్డాయి. ద్వితీయప్రణాళికక్రింద సేవా కార్యక్రమాలను అనేకరెట్లు అభివృద్ధి పరచి, భారతదేశంలో అవి సర్వతోముఖంగా వ్యాపించి వేరు ఊనేట్టు చేయాలని సంకల్పించబడింది.

తొలి ప్రణాళికలో వలెనే ద్వితీయ ప్రణాళికలోకూడా శిశువులు, స్త్రీలు, వికలాంగులు, మాజీ నేరస్తులయెడ ప్రత్యేక శ్రద్ధవహించడము అవుతుంది. పట్టణ ప్రాంతాలలో వారి సంక్షేమ సంరక్షణ బాధ్యత ప్రధానంగా స్వచ్ఛంద సంస్థలే వహిస్తాయి. కేంద్రసాంఘిక సంక్షేమ మండలి వాటికి యికమీదట యితోధికంగా ఆర్థిక సహాయము చేస్తుంది.

స్వచ్ఛంద సంస్థలకు సహాయము

దేశంలో యీ విధంగా దిక్కులేని దీనజనావళికి సంరక్షణకోసం పాటుపడుతున్న స్వచ్ఛంద సంక్షేమ సంస్థల సంఖ్య ఎంతో ఖచ్చితంగా అంచనా వేసి చెప్పడం కష్టం. కాని కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి యిస్తున్న ప్రోత్సాహం పర్యవసానముగా, యీ సంస్థల సంఖ్య దిన దిన ప్రవర్ధమాన మౌతోందనడానికి గత 3 ఏళ్ళ అనుభవమే తార్కాణము.

ద్వితీయ ప్రణాళిక క్రింద వివిధ రంగాలలో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలిద్వారా సహాయం పొందే యిట్టి స్వచ్ఛంద సంస్థల సంఖ్య 3,800 వరకు ఉండవచ్చునని తొలి అంచనాల వల్ల తెలుస్తున్నది. వీటిలో సమర్థమూ, సాంఘిక సేవాధురీణమూ అయిన 1,300 సంస్థలకు ఒక్కొక్క దానికి అయిదేళ్ళ మీద రూ. 50,000 చొప్పున విరాళాలు యివ్వాలనీ, సుమారు మరో 2500 సంస్థలకు మూడేసి వేల వరకు వార్షిక విరాళాలు యివ్వాలనీ ప్రతిపాదించబడింది.

ఈ కార్యక్రమం అనుకున్న ప్రకారం సాగిపోయినట్లయితే, ద్వితీయ పంచవర్ష ప్రణాళిక పూర్తి అయేనాటికి దేశమంతటా ఆదర్శప్రాయమైన స్వచ్ఛంద సంక్షేమ సంస్థలు అసంఖ్యాకంగా నెలకొని పని చేస్తూ ఉంటాయి. అనగా సాంఘిక సేవా కార్యకలాపాలలో పరిమాణంలోనూ, ప్రమాణంలోనూ కూడా ఎంతో అభివృద్ధి చెందుతాయి.

గ్రామీణసంక్షేమ కార్యక్రమాలు

గ్రామీణ ప్రాంతాలలో ముఖ్యముగా మహిళలు, బాలలు, వికలాంగుల యోగక్షేమాలను సంరక్షించాలనివేరుగా చెప్పనవసరంలేదు. ఈ విధ వర్గాల వారికి కొన్ని కనీస సదుపాయాలను సమకూర్చే నిమిత్తం, ప్రస్తుతం 300కు పరిమ

వారపేఖ్యవ్యాపారరేటు

గుబ్బాబుచ్చయ్యగారి
వెంకటేశం కమీషన్ ఏజంట్
టెలిఫోన్ నం. 4941
(కల్దారు రేట్లు)
హైదరాబాద్, 22-9-1956

120 రేట్ల పల్లా ఒక్కంటికి	
జొన్నలు నియ్యం	50 8-0 51-0-0
సాంబర్లు	52-0-0 52 8-0
సాంబర్లు	60-0-0 61-8-0
నూకలు	40-0-0 43-0-0
వరంగల్ సాంబ	62-0-0 62-8-0
కందులు పెద్దవి	46-8-0 48-0-0
కందులుదిన్నవి	41-8-0 43-8-0
మినుములు	52-0-0 53-8-0
పెసలు	40-0-0 43-0-0
పెల్లం	40-0-0 43-0-0
తెల్లజొన్నలు	47-0-0 52-8-0
పచ్చజొన్నలు	41-0-0 43-8-0
మిరపకాయలు	170-0-0 200-0-0
జొన్నమిర్చి	145-0-0 165-0-0
పసుపు	65-0-0 85-0-0
పెనగ్రు	30-0-0 45-0-0
ఉల్లిగడ్డ కొత్తది	11-0-0 5-0-0
చింతపండు కొత్తది	40 0-0 57-0-0
పసునులు	42-0-0 43-00-
తెల్లనువ్వులు	110-0-0 120-0-0
ఇలాతివలుకులు (నం॥ 1. 3)	56-0-0
జోళనశక్కరి (నం॥1 3)	88-8-0
ఆముదాలు	55-8-0 56-0-0
పెద్దకరంబిదవ్వ	62-0-0 60-0-0
చిన్నకరంబిదవ్వ	56 0-0 57-0-0
తనగదవ్వ	50-0-0 52-0-0
పెనరదవ్వ	55-0-0 60-0-0
మినుదవ్వ	82-0 0 83-0-0
లంకపిండి	47-0-0
ఖనియాలు	56-4-0 67-8-0
పులువలు	25-0-0 25-8-0
12 రేట్ల మణుము	
అల్లం	4-0-0 5-0-0
రయల్లిగడ్డ	-78-0 9-8-0
పల్కుమాన	15-0-0 10-0-0
ఆలుగడ్డ	3-12-0 3-14-0
40 రేట్ల మణుము	
నెయ్యి	120-0-0 140-0-0
పుల్లిగడ్డ పాతది	11-0-0 14-8-0

పెండ్లి, బంగారు ధరలు

సముద్రాల రాఘవులు గారి
చంద్రయ్య దుకాణం.
సికింద్రాబాద్ బజార్
టెలిఫోన్ నం. 4890.

హైదరాబాదు, సెప్టెంబర్ 22

బంగారం	103- 4-0
అశోకచీర	103-12-0
సవరను	68-4-0
కాండి 100 తు॥	173-0-0
బిర్లు	1-12-0

మరాట్వాడాలో వరదలవల్ల నష్టపడిన ప్రాంతాలు

నరఫరా ఉపమంత్రి పర్యటన

హైదరాబాద్, సెప్టెం 22

మరాట్వాడాలో వరదలవల్ల నష్టమైన ప్రాంతాల గతవారం నరఫరాశాఖ ఉపమంత్రి అరిగె రామస్వామిగారు పర్యటించి అక్కడి ఆహార పరిస్థితిని అధికారులు మరియు అనధికారులతో చర్చించారు. ఈ ప్రాంతంలో జొన్నలు నలుబదిన్నేర్లు రు-20కి అమ్ముడుపోతున్నవి. ఇక్కడ చౌకధాన్యపు దుకాణాలు తెరిపించవలసినదిగా వ్యవసాయశాఖ ఉపమంత్రిని ప్రజలు కోరారు.

ఇక్కడ సమావేశంలో శ్రీ రామస్వామిగారు ప్రసంగిస్తూ కొనుగోలుదారుల సహకార సంస్థల నిర్వచిత ప్రజలకులాభంనట్టులేని ప్రాతిపదికపై ధాన్యాన్ని నరఫరా చేయవలెనని నలహా ఇచ్చారు. వర్తకులు ప్రజలను ఒక దృష్టిలోను, ప్రభుత్వాన్ని ఒక దృష్టిలోను చూడటం మానాలని ఎక్కువ లాభాల ఆశించనూడదని అన్నారు. నిరుద్యోగులు పరిసర గ్రామాలకువెళ్ళి కట్టల పోయాలని దొరికిన పనుల చేయాలని రామస్వామిగారు తెలిపారు.

ఖమ్మం, మధిరలలో ప్యాడిమిక్చర్ కొరత

ఖమ్మం, సెప్టెం 22

ఖమ్మం, మధిరలలో ప్రభుత్వ గోదాముల యందు ప్యాడిమిక్చర్ కొరతవల్ల వ్యవసాయదారులు తమ భూములకు తగు నమయంలో ఎరువు వేసుకొనలేక పోతున్నారు.

ఈనంవత్సరం వరిపొలాలకువ్యాధి తగిలినది. ఈ నమయంలో ఎరువు వేయనిది సరిగా పండగలదని భావించుటకు వీలులేదు. తక్కావీ పైగాని లేక నగదు డబ్బుపైగాని ప్యాడిమిక్చర్‌ను వ్యవసాయశాఖ సప్లయిచేసే స్థితిలోలేదు.

వైశ్య విద్యార్థి వసతిగృహమునకు విరాళాలు

హైదరాబాద్, సెప్టెంబర్ 22

వైశ్యవిద్యార్థి వసతి గృహము భవన నిర్మాణమునకు వర్ధమానుకోట (నూర్యాపేట తాలూకా) వైశ్యప్రముఖులు, శ్రీసోమశివయ్య అండ్ నన్నువారు 2500, శ్రీసోమలింగయ్య, బిల్లుమ్మ మొదలగు వారు 2500 విరాళి మొసగినారు.

ఇష్తెహారు మజరియే అదాలత్ దివాని మున్సిఫ్
తా॥ ఆలంపూరు జిల్లా రాయ్‌చూరు.
(ఆర్డరు నం. (21) R.58 C. P. C.)
కేసు నంబరు- 19-12-156.
ఇజ్‌లాసు శ్రీయుత నయ్యద్ నిజ్జేనవి B. A. L. L. B.
మున్సిఫ్ మేజిస్ట్రేట్ ఆలంపూరు.

ఖాయం మొఖామి నిర్ సిక్కు బనాం బోయభీమన్న సా॥ రాజనోలీ. దావా: దరుఖాస్తు ఖాయం మొఖామి దిలావనీ జరే నర్దు నెంబరు 10/1, 1956 యిస్వీ నివాపురం యంకమ్మ భార్య ఖాయం మొఖామీ బిడ్డ నిర్ సిక్కు బనాం బోయ భీమన్న.

బనాం బోయభీమన్న వ॥ దొలన్న కులం బోయ వయస్సు 40 సం॥లు వృత్తి వ్యవసాయము సా॥ రాజనోలీ తా॥ ఆలంపూరు జిల్లా రాయ్‌చూరు.

ఇందుమూలముగా నీకు తెలియచేయడంయేమనగా పై కేసులో నీ పేర కొన్ని నోటీసులు పంపబడెను. కాని నీ పై ఆ నోటీసులు తామీలు కాలేదు. కనుక నీకు యీ యిష్తెహారు మూలకముగా తెలియపరచడమేమనగా నదరు ఖాయంముఖామీ కేసులో నీవు యిదే అదాలతులో హాజరు అయ్యే కొరకు తారీఖుపేషీ 6 అక్టోబర్ సన్ 1956 ఇస్వీ రోజు శనివారము వగలు 10-30 గంటలకు ఏర్పాటు అయ్యినది. కనుక నీకు హుకుం యివ్వబడుతున్నది కదా నదరు పేషీ రోజున యిదే అదాలతులో వకీలు ద్వారా గాని స్వంతముగా గాని నీవు హాజరు అయ్యి జవాబు యిచ్చేది. అట్లు హాజరు కాని యెడల జాబితా కార్యాయి కావించబడును.

ఈ దినము తేదీ 18 సెప్టెంబర్ సన్ 1956 యిస్వీకి నా సంతకము వ ముద్ర అదాలతుతో జారీచేయనైనది.

సూపరింటెండెంటు.



బీడీ కార్మికుల డిమాండ్లు

యజమానుల అంగీకారం

వరంగల్లు, సెప్టెం 22

రెండు మాసాలక్రితం ఇచ్చికి వచ్చిన లేబర్ కమీషనర్ గారికి వరంగల్లు బీడీవర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ యం. యాదగిరిగారు ఒక మెమొరాండాన్ని సమర్పించారు. దాని ఫలితంగా నిన్న జిల్లా లేబర్ ఆఫీసర్ గారి సమక్షంలో బీడీ కాంట్రాక్టర్ల యజమానుల, కార్మిక సంఘ ప్రతినిధులనమావేశం ఏర్పాటు చేయబడింది. దానిలో యజమానులు ప్రతినిధుల సూచనలను అంగీకరించారు.

సుమారు 3 సంవత్సరాలు కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో యున్న బీడీ వర్కర్లు ఏలాంటి సదుపాయాల్ని యజమానుల నుండి పొందకపోవటం మూలాన ఈ సంవత్సరం కాంగ్రెస్ వారిని ఎన్నుకొన్నారు.

బీడీ వర్కర్లు నిన్న మధ్యాహ్నం శ్రీ యం. యాదగిరిగారి నాయకత్వాన బ్రహ్మాండమైన ఊరేగింపు ద్వారా లేబర్ ఆఫీసర్ గారి కార్యాలయానికి చేరుకున్నారు. అచటయజమానులకు కార్మిక ప్రతినిధులు ఇచ్చిన సూచనల విషయంలో తర్జన భర్జనలు జరిగాక చివరకి యజమానులు ప్రతినిధులు ఇచ్చిన సూచనలను అంగీకరించి వచ్చే నెలనుండి అమలులో పెట్టుటకు నిర్ణయించారు.

దీని ఫలితంగా అక్టోబరునెలనుండి కార్మికులకు ఇంతవరకూ యియ్యి బీడీలకుఇస్తున్న హోలీరూపాయిపానాలకు, బి- జి. రూపాయి పానాలు లభిస్తుందన్నమాట- ఇదేగాక పనికి వచ్చే పిల్లతల్లులకు విశ్రాంతి గృహంకూడా ఏర్పాటు చేయుటకున్ను, ఇంతవరకూ ఇవ్వబడనటువంటి ఇనాములు ప్రతి సంవత్సరం ఇచ్చుటకు యజమానులు అంగీకరించారు.

ఈ నిర్ణయాల అనంతరం జరిగిన బహిరంగ సమావేశంలో యాదగిరిగారు మాట్లాడుచు కార్మికుల, యజమానుల మధ్యజరిగిన ఈ సామరస్య నిర్ణయాలు తోటిలోకానికి మార్గదర్శకం కాగలదు- ఇందుకు యజమానులకు కార్మికులకు తమ అభివందనల్ని తెల్పుచూ యజమానుల, కార్మికుల సహకార సద్భావాలతో ఈ సంస్థ మున్ముందు ఎన్నో ఘనకార్యాలు సాధించవలసియుందన్నారు.

రేడియో

హైదరాబాద్

411.0 మీటర్లు (730 కిలోసై)

సోమవారం, సెప్టెంబరు 24

ఉ॥ 6-50 సుప్రభాత్ (రి), 7-0 (తె-వా), 7-15 కార్యక్రమ వివరణ, గాత్ర సంగీతం, 7-45 (క-వా), 8-00 (ఆం-వా), 8-15 (హిం-వా), 8-30 అహ్మద్ అలీఖాన్ పరోడ్, 9-00 ప్రసార సమాప్తి.

మ॥ 12-30 సుగమ సంగీత్ (ఎ), 12-50 (మ-వా), 1-00 ఫున్ (రి) 1-10 రాగమాలిక (రి), 1-50 (తె-వా), 2-00 ప్రసార సమాప్తి.

3-45 పాఠశాలలకు, (హిందీ, ఉర్దూ), 4-15 ప్రసార సమాప్తి.

సా॥ 5-30 సాజ్జిద్ హుసేన్ బిస్మిల్: ఫుజల్, గీత్, 6-40 స్థానిక ప్రకటనలు, 5-45 కర్ణాటక సంగీత పాఠం, 6-00 డి. సుశీల: గీతావళి, 6-15 ఎస్. నరహరి: తబ్లా అదా చాతాళ్, 6-30 గ్రామసీమ తెలుగు పదన దరిత్ర: గిడుగు రామమూర్తి పంతులు ప్రసంగము, గీతావళి: డి. సుశీల వార్తలు, అభిప్రాయములు బజారుధరలు, వాతావరణము, 7-00 (తె-వా), 7-15 గ్రామసీమ విపణి వీధి పమీక్ష, గీతావళి. డి. సుశీల, 7-30 ముగ్గురు కర్ణాటక సంగీత విద్వాంసులు శ్యామశాస్త్రి ప్రసంగము, వి. వరదరాజ అయ్యంగార్, 7-45 మీరా బజార్డ్: వీణ, 8-15 సాజ్జిద్ హుసేన్ బిస్మిల్: గీత్ ఫుజల్, 8-30 భారతదేశం అరల బుద్ధపుతం (ప్రసంగం), 9-00 (ఆం-వా), 9-15 (ఉ-వా), 9-30 సంగీత్ నథా అహ్మద్ అలీఖాన్ విలాయత్ హుస్సేన్ ఖాన్ అహ్మద్ జాఫరీ ఖ్వాహిందూస్తానీ శాస్త్రీయ సంగీతం, 11-15 ప్రసార సమాప్తి.

మహిళాశిశు సంక్షేమంలో

(4 వ పేజి తరువాత)

ఏమిటంటే, ఒకటి, యీ పథకాలను అమలు జరపడంలో స్వచ్ఛందసంస్థలు అపారంగా సేవా సహాయాలు చేస్తున్నాయి. రెండు, అధికారులు ప్రజాద్రవ్యం నుంచి స్వచ్ఛందసంస్థలకు విరివిగా విరాళాలు మంజూరు చేసి, వాటిని సర్వవిధాలా ప్రోత్సహిస్తున్నారు. స్వచ్ఛంద సంస్థలు సహాయంకోసం ప్రభుత్వాన్ని అర్థించడంలో తప్పులేదనీ వీటికి సహాయం మంజూరు చేయడం ప్రభుత్వ సంస్థలకు విధాయకమనీ సార్వత్రికంగా యిప్పుడు గుర్తించబడింది. అయితే ప్రభుత్వం ఆర్థిక సహాయాన్ని మంజూరు చేసినప్పుడు అది సద్వినియోగం అయేట్లు మాత్రం చూడవలసి ఉంటుంది. ఆ సహాయం వల్ల వీలైనంత ఎక్కువ మందికి సాధ్యమైనంత శ్రేయస్సు కలిగేట్టు చూసుకోవలసి ఉంటుంది.

ద్వితీయ ప్రణాళికా కాలములో కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి సహాయంతో లేదా ఆధ్వర్యాన నిర్వహించబడే సాంఘిక సంక్షేమ కార్యకలాపాలకు మొత్తం 14 కోట్లు కేటాయించబడింది. శిక్షణ తరనంరక్షణ, నైతిక, సాంఘిక, పారిశుద్ధ్య పథకాలవంటి ప్రత్యేక పథకాలకు 10.5 కోట్లు కేటాయించబడింది.

సాంఘిక సంక్షేమం నిమిత్తము దేశంలో ఎన్ని సంస్థలు పని చేస్తున్నాయి, ఎంత ధన సహాయము వాటికి మంజూరు చేయబడింది, అనేది నిజానికి అంత ముఖ్యమైన విషయం ఏమీ కాదు. అనాథలైన స్త్రీలకు' శిశువులకు, వికలాంగులకు, మాజీ నేరస్థులకు మొత్తం ఎంత మందికి ఎంత సహాయం, ఎంత దుఃఖోపశమనం కల్పించగలిగాము అనేది మన కృషికి సరియైన మానదండము.

తప్పిపోయిన సోవియట్ సైంటిస్టులు

ఆస్లో, సెప్టెం 22

అయిదుగురు సోవియట్ మరియు స్కాండినేవియన్ సైంటిస్టులు గతవారం స్విట్జుబర్గుయొక్క వాయవ్య కోస్తాలో తప్పిపోయి ఉండిరి- ఒక సోవియట్ విమానం కనిపెట్టి వీరిని సోవియట్ లేబొరేటరీ నౌక 'ఓబ్' వద్దకు చేర్చినది.

ఈ అయిదుగురు సైంటిస్టులు ఇందు ఇద్దరు సోవియట్ పౌరులు, ఇద్దరు స్వీడన్ దేశస్తులు, ఒక నార్వేజియన్ కలరు వీరంతా తోడేళ్ళు, నక్కలు ఉండే నిర్మానుష్య ప్రాంతానికి వెళ్ళారు- గతవారం వెళ్ళినప్పటినుండి వీరిజాడ ఎవరికి కాన్పించలేదు.

కంటోన్మెంటు ప్రాంతంలోని పెడ్యూల్డు తెగలవారు

హైదరాబాద్, సెప్టెం 22

తిరుమలగిరి కంటోన్మెంటు ప్రాంతంలో నివసిస్తున్న పెడ్యూల్డు తెగల వారు తీవ్ర నిరుద్యోగాన్ని ఎదుర్కొంటున్నారు.

వీరు పాదరక్షల తయారుచేస్తుండే వారు. ఇప్పుడు మెషిన్లతో పాదరక్షల తయారుచేయడం ప్రజల మన్యోపయోగకు వీరికివనితగ్గినది. రాష్ట్రవాణిజ్య పరిశ్రమలశాఖ వీరు కాంట్రాక్టర్ల పీడనకు గురికాకుండా తోడ్పడుటకై కోరబడినది.

ఆర్.టి.డి. ఉద్యోగుల ఊరేగింపు

హైదరాబాద్, సెప్టెం 22

గడచిన ఏడురోజులనుండి తొలగింపబడిన కండక్టర్లను తిరిగి పనిలోకి తీసుకొనవలెనని కోరుతూ నిరశనదీక్షను కొనసాగిస్తున్న టి. వెంకటేశం ఎం-ఎల్-ఎ- పట్ల సానుభూతి సూచకంగా కొందరు ఆర్-టి-డి- ఉద్యోగుల సైకిల్ ఊరేగింపు నిన్న తీయబడినది.

ఈ ఊరేగింపు సెంట్రల్ సెక్రెటేరియట్ బిల్డింగునుండి తీయబడినది. అక్కడ శ్రీ వెంకటేశం నిరాహారదీక్షను కొనసాగిస్తున్నారు. ఈ ఊరేగింపు ఫౌరశాఖాబాద్ నికింద్రాబాద్ ముషీరాబాద్‌ల మీదుగా తిరిగి సెంట్రల్ సెక్రెటేరియట్ వద్దకువచ్చి అక్కడినుండి విడిపోయినది.

సూడాన్

శ్రీ ఎ. ఎల్. నరసింహారావు

1820లో ఈజిప్టును పరిపాలిస్తున్న నిరంకుశ ప్రభువు మహ్మద్ అలీ సూడాన్‌లోకి తన సైన్యాలనుపంపి, దానిని ఆయించి స్వాధీనం చేసుకొన్నాడు నాటినుంచి 60 సంవత్సరాలుఏకధాటిగా ఈజిప్టుసూడాన్‌లో రాజ్యం చేసింది. లంచగొండితనం, అవినీతి, అసమర్థతతో కూడుకొన్న నియంతృత్వం విచ్చలవిడిగా సూడాన్‌లో రాజ్యం చెలాయించింది. 1881లో మహ్మద్ అహ్మద్ అనే యుద్ధవీరుడు ఒక బ్రహ్మాండమైన సైన్యాన్ని నిర్మించి, అల్లాపేరుతో ఈజిప్టుల మీద తిరుగుబాటు చేశాడు.

మహ్మద్ అహ్మద్ వీరోచిత పోరాటాల ధాటికి తట్టుకోలేక ఈజిప్టు ప్రభుత్వం బ్రిటిష్‌వారి సహాయాన్ని అర్థించింది. 1882 నుంచి బ్రిటిష్ మిలిటరీ ఈజిప్టులో తిష్ఠవేసుకొన్నది. బ్రిటిష్ ప్రభుత్వం పనకామందు ఆలోచించి, చివరకు జనరల్ ఛార్లెస్ జార్జిగార్డన్‌ను, సూడాన్ నుంచి ఈజిప్షియన్ల ఉపసంహరణ కార్యకలాపాలు పూర్తిచేసి, బ్రిటిష్ శ్రేయస్సును కాపాడేందుకు పంపింది. గార్డన్ ఒక విచిత్ర మనస్తత్వం కలవాడు. ఇతను తన పాలసీని అమలుచేసి వ్యక్తిత్వం చూపెట్టాడు. అహ్మద్ సైన్యాలు ఖార్టూంవరకు దాడిచేసి 1885 లో దానిని స్వాధీనం చేసుకొన్నవి. గార్డన్‌ను హతమార్చారు.

13 సంవత్సరాల అనంతరం బ్రిటన్ తిరిగి తనకని తీర్చుకొన్నది. 1898 లో లార్డుకిచ్నర్ బ్రిటిష్, ఈజిప్టు సైన్యాలకు నాయకత్వం వహించి ఒండుర్‌మన్‌వద్ద అహ్మద్ సైన్యాలను ఓడించాడు. ఈ యుద్ధములో బ్రిటిష్, ఈజిప్టు సైన్యాలలో 48 మంది చనిపోతే, అహమద్ సైన్యాలలో 9,700 మంది మరణించారు. ఈకిచ్నర్ నడిపించిన సైన్యాలలో చేటి విన్‌స్టన్ చర్చిల్ ఒక సైనికుడు అనిజ్ఞప్తి చేస్తే ఆశ్చర్యంగా ఉండవచ్చు! రెండవ ప్రపంచ యుద్ధములోబ్రిటిష్ ప్రధానిగా చరిత్రాత్మక పాత్ర వహించిన చర్చిల్ 58 సంవత్సరాల క్రితం నైలునది ఒడ్డున కొనసాగిన యుద్ధంలో ఒక సామాన్య సైనికుడు!

1899 లో సూడాన్‌పై ఆంగ్లో-ఈజిప్షియన్ జాయింటు ప్రభుత్వం విర్పడింది. ఈ ప్రభుత్వం 1950వరకు కొనసాగింది. పేరుకు ఆంగ్లో-ఈజిప్షియన్ ప్రభుత్వమైనా, ఆచరణలో బ్రిటనే రాజ్యం చేసింది. మొత్తం సూడాన్ వశ్చిమ యూరప్ అంత విస్తీర్ణం కలిగి ఉన్నా, ఇక్కడ నాలుగు పట్టణాలకన్నా ఎక్కువ లేవు. ఖార్టూం, వాడి హాఫా, పోర్టు సూడాన్, జుబా.

కైరోనుంచి ఖార్టూంకు విమానంలో పోవచ్చు. భూ మార్గం మీద ప్రయాణిస్తే మూడుదశలున్నవి. కైరోనుంచి సాయంకాలం 'తెల్లరైలు' బయలుదేరి, నైలుమీదుగా 'లక్సర్'కు మరునటి రోజు ఉదయానికి చేరుతుంది; ఇక్కడి పాములవాళ్లు కొండ ప్రాంతాలలో పాములు పట్టుకుంటారు. ఇక్కడినుంచి రైలు మార్గాన "అస్వాన్" నమీపాన గల 'షల్లాల్'కు చేరాలి.

అస్వాన్ దాటగానే నైలునది వెడల్పు అవుతుంది. ఈ నైలునది మీదనే వాడి హాఫా పట్టణం ఉన్నది. ఇప్పటికి ఈజిప్టు దాటి సూడాన్‌లోకి ప్రవేశించినట్లు వాడి హాఫావద్ద తిరిగి రైలు ఎక్కాలి. ఇక్కడినుంచి ఖార్టూంకు 27 గంటల ప్రయాణం. మొదట్లో ఎడారి మార్గాన ప్రయాణించి, తరువాత నైలు ప్రాంతం గుండా పోవాలి. ఈఎడారిస్టేషన్లకు పేర్లులేవు బీజీకి సంఖ్యలే గుర్తు. ఒకొక్క స్టేషనుకు సుమారు 50 మైళ్ల దూరం ఉంటుంది. 6వ నంబరు స్టేషను అన్నింటిలోకి ముఖ్యమైంది. దీనికొక దానికే నీటి సప్లయి ఉంది, రైలుకు నీరుదొరుకు తుంది.

'ఖార్టూం' అనగా 'ఏనుగు తొండము' అని అర్థం. ఆఫ్రికా భవిష్యత్తుకు ఇది ప్రాణతుల్యమైనది. ఇది మూడు పట్టణాలుకలిసిన ఒకే పెద్ద పట్టణం. ఖార్టూం, ఉత్తర ఖార్టూం, ఒండుర్‌మన్. ఖార్టూం జనాభా 79,000 ఇక్కడ బ్రిటిష్‌వారు ఎక్కువగా ఉన్నారు. మొదట్లో ఇది ప్రభుత్వ ముఖ్యపట్టణం ఉత్తర ఖార్టూం జనాభా 41,000 ఇది పారిశ్రామిక కేంద్రం. ఒండుర్‌మన్ జనాభా 128,000 ఇది అరబ్బుల పట్టణం.

ఈపట్టణాన్ని 1899 లో కిచ్నర్ పునర్నిర్మాణం చేశాడు. యీనాటి యన్ జాక్ ఆకారంలో ఇది నిర్మించబడింది. వీధులు అంతవిశాలమైనవి కావు. వీధుల్లోని బోర్డులపై ఇంగ్లీషు, అరబ్బీ భాషలలో పేర్లువ్రాసిఉంటవి కొన్ని వీధులలో గ్రీకుభాషకూడా ఉన్నది.

గత యుద్ధకాలంలో ఖార్టూం ఆఫ్రికా నుండావెళ్ళే విమానాలకు కేంద్రంగా ఉండేది. ఇక్కడకొన్ని క్లబ్బులున్నవి. వివిధ జాతుల ఆడపిల్లలు యీక్లబ్బులో పనిచేస్తుంటారు.

ఖార్టూంలో ఒక విశ్వవిద్యాలయంఉన్నది లండన్ విశ్వవిద్యాలయంవారుచే రిజిస్ట్రేషనుచేయబడిన డిగ్రీలను యీవిశ్వవిద్యాలయంవారిస్తుంటారు. ఈసమస్య బ్రిటన్ యుద్ధకాలంలో సూడాన్‌చేసిన సహాయానికి ప్రతిఫలంగా యీవిశ్వవిద్యాలయానికి ఒక మిలియనుపౌన్లు బహూకరించింది.

ఈవిశ్వవిద్యాలయంలో సూడాన్ యువకులు ఉన్నత విద్యనభ్యసించి ఉత్తీర్ణులైనారు. ఈ విశ్వవిద్యాలయమే లేకపోతే సూడాన్ ప్రభుత్వం అసంభవమైఉండేది. ఇక్కడ విద్యనభ్యసించిన యువకులంతా తీవ్రజాతీయవాదులైనారు. జనరల్ నదీబ్ కూడా యీవిశ్వవిద్యాలయములో శిక్షణపొందినవాడే.

ఖార్టూంనుంచి తెల్లనైలు, నల్లనైలుకుళ్ళుతున్న గెజీరాకు వెళ్ళవచ్చు. ఇక్కడ పదిలక్షల ఎకరాలు సాగవుతున్నది. ఇరిగేషనుద్వారా ప్రతి కదితర పంటలు పండిస్తున్నారు. ఆఫ్రికాలోకల్లా ఇది ఫలవంతమైన ప్రాజెక్టు. 1925 నుండి ఇది పారంభమైంది. ఇక్కడపెట్టుబడి అంతా బ్రిటిష్‌దే. ఇది నేడు జాతీయపరం చేయబడింది. నూటికి 40 పంటల లాభాలుసూడాన్ ప్రభుత్వానికి, 40 పంటలు రైతులకు, మిగిలినది గెజీరాబోర్డుకు చెందుతవి.

54 సంవత్సరాలు బ్రిటన్, సూడాన్ ప్రజలకు విద్య, న్యాయశాస్త్రం, ప్రభుత్వ పరిపాలన మొదలైనవాటిల్లోతర్ఫీదుఇచ్చింది. రెండవ యుద్ధానంతరం ఒకే ఒక బ్రిటిష్ బెటాలియన్ సూడాన్‌లోనిలిచింది. దానిబలం 800. సూడాన్ రక్షణ సైన్యబలం 4500. 30 మంది బ్రిటిష్ ఆఫీసర్లు వీరికి అండగాఉన్నారు. ఈజిప్టు ప్రోద్బలంపై సూడాన్ ప్రజలలో జాతీయభావాలు రేకెత్తి స్వేచ్ఛ స్వాతంత్ర్యాలు కావాలన్న ఆందోళన ప్రబలమైంది. గౌరవప్రదంగా బ్రిటన్ ఇక్కడనుండిఉపసంహరించుకొన్నది. 1956 జనవరి 1 వ తేదీ సూడాన్, బ్రిటన్-ఈజిప్టులతో సంబంధం లేకుండా స్వాతంత్ర్యంపొందింది. ఫిబ్రవరి 7 వ తేదీన ఐక్యరాజ్యసమితి సభ్యత్వానికి దరఖాస్తుపెట్టి భద్రతా సంఘం ఆమోదాన్ని పొందింది.

ఒక సూడాన్ ఉద్యోగి ఇలా అన్నాడు "మాదేశం అమెరికాలాగా భాగ్యవంతమైనదవుతుంది. ఆఫ్రికాలోని మంచిని, యూరప్‌లోని మంచిని మిళితంచేసి మా వ్యవహారాలు నడిపిస్తాము. మాకుమంచిరోడ్లు పాఠశాలలు, అన్నత్రులేకాదు, మంచి చలన చిత్రాలు కూడా కావాలి".

సూడాన్ జనాభా ఒక కోటి దాకా ఉన్నది. ఇక్కడి ప్రజలు అంతనలుపుగా ఉండకపోయినా, అంత తెల్లటివారుకూడా కాదు. నీగ్రో-అరబ్ మిశ్రమ రక్తంకలిగి, మిశ్రమ వర్ణంగా ఉంటారు.

అలీగర్‌లో జరిగిన ఆందోళన

విద్యార్థులపై క్రమ శిక్షణ చర్య: కొందరి తొలగింపు

అలీగర్, సెప్టెంబర్ 22

ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ మొదటి తేదీన జరిగ ప్రదర్శనల క్రమం పంపై జరిగిన ఆందోళనలో యే ఎమ్ ముస్లిం యూ. పి- గవర్నర్ ఫోర్స్‌ను తరుమబెట్టడం, జాతీయ వ్యతిరేక నినాదాలు చేయడంపై యూనివర్సిటీ అధికారులు నియమించిన విచారణ కమిటీ ముస్లిం యూనివర్సిటీయొక్క తొమ్మిందుగురు విద్యార్థులను తొలగించుటకు పరిహారుసుంది విద్యార్థులపై క్రమ శిక్షణ చర్యను తీసుకొనుటకు సిఫారసు చేసినది.

తొలగింపబడిన వారి లో ముస్లిం విశ్వవిద్యాలయ విద్యార్థి సంఘఅధ్యక్షులు ఎమ్. ఎ. ఖాన్‌కూడా కలడు. నలుగురువిద్యార్థినులు, నలుగురువిద్యార్థులు నాలుగు వారాలవరకు మరికొందరు విద్యార్థులు ఆరుగురు బాలికలు ఆరు వారాల వరకు తరగతులకు హాజరుకాకూడదని హెచ్చరించబడినారు.

ప్రవేశపెట్టబడుచున్నవి.
ప్రఖ్యాత నూతన ఉషా పంకాలు
12" ఎ. సి - టేబుల్ - అస్‌లేటింగ్.
ప్రతివారికి అనుకూలమగు
ధర ప్రత్యేక నమూనా కలిగినట్టివి.
తయారు చేయువారు:
ది జైఇంజనీరింగ్ వర్క్స్ లిమిటెడ్.
కలకత్తా.
సోల్ ఏజంట్లు: నథూలాల్ జి.
గన్‌పౌండ్రి హైదరాబాద్ ఫోన్ 5118. | రాష్ట్రపతిరోడ్ సికింద్రాబాద్ ఫోన్ 6415.

అద్భుతమైన 6 వ వారము
వైజయంతిమాల
ఇంత ప్రేమించదగినదిగా ఎప్పుడు లేదు.
ప్రదీప్‌కుమార్
ఇంత ఉల్లాసముగా ఎన్నడూ లేదు.
ఆల్ ఇండియా పిక్చర్స్
'అన్‌జాన్'
జెమ్‌ఉద్ మహల్ హైదరాబాద్.
నేడు 3-30 Koll మ్యాటిని
Trupix. జనరల్ ఫిలిమ్స్ డిస్ట్రిబ్యూటింగ్ కంపెని విడుదల.

5 వ సంయుక్త వారము.
నైగ్రాఫిలిమ్స్
"గులాం బేగం బాదషా"
తారలు: షీలారమణి, దిల్జిత్, జానీవాకర్.
స్టేట్ రాజేశ్వర్
హైదరాబాద్. సికింద్రాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Koll
Trupix గిరి ఫిలిమ్స్ కార్పొరేషన్ విడుదల.

అతి త్వరలో విడుదలకానున్నది.
భగవాన్ బ్రదర్స్
"కర్-భరా"
తా; భగవాన్, శశికళ, నసీర్ ఖాన్, ప్రాణ్, వసంతరావు, బాబురావు,
జంటనగరములలోను, రాష్ట్రమంతటను విడుదలగును.
(Trupix) కర్నాటక్ ఫిలిమ్స్ లిమిటెడ్ ద్వారా విడుదల

నేటి రాత్రి టి రాత్రి
పుష్ప పిక్చర్స్ సమర్పించు
'ఇన్‌స్పెక్టర్'
(వయోజనులకు మాత్రమే)
తా: అశోక్‌కుమార్, గీతాబాలి, ఇ. ఎస్. సింగ్, అదలనహాదేవ్.
మనోహర్ సికింద్రాబాద్.
(Trupix) శ్యామ్‌సుందర్ పిక్చర్స్ విడుదల.

10 వ సంయుక్త వారము.
గురుదత్ వారి 'సి-ఐ-డి'
తా: దేవానంద్, షకీల్, వహీదరహమాన్, కె. ఎన్. సింగ్,
ప్యాలెస్ అజంతా
హైదరాబాద్. సికింద్రాబాద్.
ఆటల సమయములు:- 3-30, 6-30, 9-30, Koll
(Trupix) విజయ రిలీజ్.

నేటి రాత్రి నేటి రాత్రి
"హాతింతాయ్ కాబేటా"
లేక
"నూర్ - ఇ - యామన్"
తా॥ చిత్ర, క్రిష్ణకుమారి, సమర్ రాయ్.
రాయల్ క్రిష్ణా మినర్వా
హైదరాబాద్. సికింద్రాబాద్.
రామ్ హనుమాన్ బోధన్.
రాబోవు మార్పు: పిక్చర్ ప్యాలెస్ నిజామాబాద్.
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30 Koll
(Trupix) శ్రీ సినీ కార్పొరేషన్ విడుదల.

హైద్రాబాదుకు రాక

కవిరాజ్ పండిట్, దుర్గాదత్త శర్మ వైద్య వాచస్పతి, ప్రపంచ ప్రఖ్యాత నవరత్న కల్ప కని పెట్టిన వారు.

హైద్రాబాదు నందు ప్రతి నెల 29 వ తేది

రాజ్ మహల్ హోటల్ కింగ్‌కోఠిరోడు, ఫోన్: 5591 సంప్రదించు వేళలు: ఉ॥ 9-30 నుండి మ॥ 12-30 మరియు సా॥ 4-0 గం॥ నుండి 7-30 గంటల వరకు వారిని కలిసి సలహా పొందవచ్చును. కార్యక్రమము తప్పకుండుటకు వీరు విమానములో ప్రయాణము చేసెదరు.

"నవరత్న కల్ప" వాడండి: రవలు, రత్నములు, ముత్యములు, పగడము, పచ్చ, గోమేధికము, నీలము. నీలమణిపైరా తొమ్మిది విలువగల రాళ్ళు కలిసినవి.

అన్నివిధముల దీర్ఘవ్యాధుల నిర్మూలనకు:

నరములబలహీనత్వము ఉబ్బసము అతిమూత్ర వ్యాధి, అతిమరుపు, నిత్తురు చెడిపోవుట, అజీర్ణవ్యాధి మొలలు, బోదకాళ్ళు, మొదలగు సమస్త వ్యాధులకు అమోఘమైన ఔషధము.

ఈ మందును ఉపయోగించండి. సుస్థిర ఆరోగ్యమును పొందుటకు ఇది ఒక్కటే మందు.

అన్ని క్యాంపులు అడ్రసులకు మరియు ఉచిత లిటరేచరు కు వ్రాయండి.

Navaratna Kalpa Pharmacy
Jalandhar City (India)
Grams: Navaratna.

గ్రామ వార్తలు

వెనుకబడిన జాతుల సంఘ స్థాపన

(మన విలేఖరి)

వరంగల్లు, సెప్టెంబరు 22

గత వారం ఉల్లిగడ్డ బామెరలో వెనుకబడినజాతుల సంఘ స్థాపన జరిగింది.

ఈ సమావేశానికి జిల్లా వెనుకబడ్డ జాతుల సంఘ అధ్యక్షుడు శ్రీ పులి అయిలయ్యగారు అధ్యక్షత వహించారు- ఈ క్రిందివారు అధ్యక్షి కార్యదర్శులుగా ఎన్నికైనారు.

శ్రీయుతులు, బండి గోవిందు, శెంకటపతి గారలు.

సాయంత్రం కాంగ్రెస్ బహిరంగసభ జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి శ్రీ పేరి కేశవరెడ్డిగారి అధ్యక్షతన జరిగింది- ఇందు శ్రీయుతులు, ఎ. చంద్రమౌళి, బూరా నారాయణగారలు కాంగ్రెస్ సంస్థయొక్క అవసరాలను, అది ఇంతవరకూ నిర్వహిస్తూవస్తూన్న నిర్మాణ కార్యాకలాపాలను గూర్చి ప్రసంగించారు.

తాలూకా కమ్యూనిస్టు కార్యకర్తల సమావేశం

పెద్దపల్లి, సెప్టెం 20

ది. 15-9-56న తాలూకా కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల సమావేశం సుల్తానాబాద్‌లో జరిగింది సురభి రాజేశ్వరరావుగారు అధ్యక్షతవహించారు.

కౌలుదారి చట్టం 37ఎ ను అమలు జరుపాలని బంజరు భూములు పట్టా లివ్వాలని గోదావరి ప్రాజెక్టు పథకం కేంద్ర ప్రభుత్వానికి పంపాలని పంటలుచెడిన పుగానపైరులకు మాల్లు జారీ మాఫీ ఇవ్వాలని నిర్ణయాలు తీసుకోబడినవి. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ ఎన్. నంబయ్యగారు కమిటీ సభ్యులు: మురళిధర్‌రావు, కాంతారావుగార్లు ఉపన్యసించినారు. 50 మంది కార్యకర్తలు సమావేశంలో పాల్గొన్నారు.

మిర్యాలగూడెం వర్తకసంఘం

మిర్యాలగూడెం, సెప్టెం 22

మిర్యాలగూడెం (నల్లగొండ జిల్లా) వర్తకసంఘ వార్షికోత్సవము 30 సెప్టెంబర్; 1 అక్టోబరు 1956 (ఆది, సోమవారములు) తేదీలలో జరుగును- 30-9-1956 నాడు: సికింద్రాబాదు వాస్తవ్యులు, సుప్రసిద్ధ వ్యాపారస్తులు, సికింద్రాబాదు వైశ్య సంఘ అధ్యక్షులు శ్రీరుమాళ్ల బుచ్చిపీరయ్యగారు పతాకోత్సవము జరుపుదురు. స్థానిక వర్తక సంఘాధ్యక్షులు, మున్సిపల్ కౌన్సిలర్ అయిన శ్రీ కెడ్లరాములుగారు స్వాగతోపన్యాసమొనర్చెదరు. సికింద్రాబాదు డిప్యూటి మేయర్ శ్రీహరినాథ సత్యనారాయణ గుప్తగారు ప్రారంభోపన్యాసమొనర్చెదరు. సికింద్రాబాద్ వాస్తవ్యులు, పరిముఖ వర్తకులు, హైద్రాబాదు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభాధ్యక్షులు "సంఘోద్ధారక" శ్రీ జాలూరి వీరేశలింగం గుప్తగారు సభాధ్యక్షత వహించెదరు. 1-10-56 నాడు: నల్లగొండ వాస్తవ్యులు, సుప్రసిద్ధ డాక్టరు శ్రీ యం. బి. గుప్తగారు పతాకోత్సవము జరుపుదురు. హైద్రాబాదు వాస్తవ్యులు, సుప్రసిద్ధ వర్తక ప్రముఖులు, హైద్రాబాద్ స్టేట్ గ్రైన్ మర్చంట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శియగు "వైశ్యరత్న" శ్రీకొత్తూరు సీతయ్య గుప్తగారు సభాధ్యక్షత వహించెదరు. మరియు శ్రీ బెల్లెకుచూరస్వామిగారు, (సికింద్రాబాదు వర్తక ప్రముఖులు), శ్రీ కె-బి- స్వామిగుప్తగారు, బి ఎ., ఎల్-ఎల్-బి., (హైద్రాబాదురాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి), శ్రీ కార్ల లింగయ్యగారు, బి-ఎ-ఎల్-ఎల్-బి-, (హైద్రాబాదు రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కార్యదర్శి) శ్రీ కె-సి- గుప్తగారు, ("గుప్త" పత్రికా సంపాదకులు), శ్రీ కొణిజేటి వల్లయ్యగారు (హైద్రాబాదు), శ్రీ టి. కొటారాయణగారు, బి-ఎ-, ఎల్-ఎల్-బి, (నల్లగొండ), "నవయువక హృదయ సమ్రాట్" శ్రీ పండిత నరేంద్రజీగారు, శ్రీ పండిత్ రుద్రదేవ్‌గారు (ఆర్య పత్రినిధి సభ- హైద్రాబాదు), శ్రీ గెల్లా కేశవరావుగారు (ఖమ్మం పురపాలక సంఘ సభ్యులు), శ్రీ సగ్గల అక్షయ లింగం గుప్తగారు (ఖమ్మం వర్తక సంఘాధ్యక్షులు), శ్రీ జె ఆదినారాయణ గుప్తగారు (స్థానిక పురపాలక సంఘోపాధ్యక్షులు) మొదలగు వారి ఉపన్యాసములు జరుగును.

ఉపాధ్యాయ ఉద్యోగాలు

ఖమ్మం, సెప్టెంబర్ 22

స్కూళ్ళ ఇనస్పెక్టర్ అధ్యక్షతన ఇటీవల సమావేశమైన జిల్లా విద్యాకమిటీ ఈజిల్లాలోగల ఉపాధ్యాయ ఉద్యోగాలకై వచ్చిన రెండు వందల దరఖాస్తులనుండి నూర్గురిని సెలెక్టుచేసుకొన్నది.

ఆత్మకూరులో హరిజన మహాసభ

ఆత్మకూరు, సెప్టెంబరు 22

రానున్న సంవత్సరములలో తాలూకా హరిజనుల యభ్యున్నతికై యకపరమున కార్యక్రమము రూపొందించి ప్రజలకు ప్రభుత్వమునకు తెలియజేయుటకై, 28 సెప్టెంబర్ 1956, ఆత్మకూరు తాలూకా యం. యల్. ఏ శ్రీ ఇ. బసవన్నగారి యధ్యక్షతన ఒక మహాసభ ఏర్పాటు చేయనైనది. ఆంధ్ర ప్రభుత్వపు ఉపమంత్రులు శ్రీ నీలం సంజీవరెడ్డిగారు మహాసభ ప్రారంభోత్సవము జరుపుదురు. ఆంధ్ర హరిజన మంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, హరిజన మంత్రి శ్రీ శంకరదేవు మాజీమంత్రి శ్రీ వల్లూరు బసవరాజు, జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీ పాగ పుల్లారెడ్డి, శ్రీ కొండా లక్ష్మణ్ యం యల్ ఏ. మొదలగు వారు హాజరవుతారు.

లేదీ 23-9-1956 ఆదివారము సాయంకాలము 6 గంటలకు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్ర భాషా నిలయ భవనమునందు శ్రీ పల్లా దుర్గయ్యగారి అధ్యక్షత క్రింద శ్రీ మాన్ బావ మాదులై జంగాల్ భాగవతులుగారు తమ "రైతు రామాయణము"ను గానము చేతురు-

ఐక్య చర్యా కమిటి

కార్మికుల పోరాటాన్ని నిర్వహించుటకు అవసరమని డాక్టర్ గౌడ్

హైద్రాబాద్, సెప్టెంబర్ 22

పేకనాల హెచ్చింపు తదితర సమస్యల గూర్చి సమ్మె నోటీసులు ఇచ్చిన ఉన్నత్ ట్రేడ్ యూనియన్లు ఐక్య చర్యా కమిటి నాయకత్వంలో సమ్మెను సాగించాలని ఆఖిల హైద్రాబాద్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ రాజ బహద్దర్ గౌడ్ నే డన్నారు.

కార్మికుల సమ్మెను నిర్వహించజానికి ఒక సలహా కమిటీని ఏర్పరచాలని ముద్దార్ సంఘ అధ్యక్షులు మహాదేవసింగ్ చేసిన ప్రతిపాదనను ప్రస్తావిస్తూ ఇట్టి కమిటీ స్థాపన కార్మికుల సంక్షేమ పరచజాలదని ఐక్య చర్యా కమిటీని ఏర్పరచడమే సరని కార్మికుల పాంథిశాల సాధించాలంటే సలహా కమిటీలవల్ల ప్రయోజనముండబోదని వక్కాణించారు.

చాదర్‌ఘాట్ హైస్కూలు తెలుగు సారస్వత సమితి

హైద్రాబాద్, సెప్టెం 22

చాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాల తెలుగు సారస్వత సమితి ప్రారంభోత్సవము నిన్న పబ్లిక్ వర్క్సు మరియు కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ యం. యస్. రాజలింగంగారి అధ్యక్షతన జరిగినది. సభ వేళం బి-వరదాచార్యుల ప్రార్థనతో ప్రారంభింపబడెను-పాఠశాల ప్రధానాంధ్రాధ్యాపకులైన శ్రీ పెరవలి. లింగయ్యశాస్త్రిగారు వచ్చిన సభ్యులకు సుస్వాగతములు పలుకుచు చాదర్‌ఘాట్ హైస్కూలు అనాది నుండియు సత్సంప్రదాయాలకు నిలయమై యున్నదనియు దీనిలో విద్యనభ్యసించిన విద్యావంతులెందరో యున్నత స్థానములలో నున్నారని చెప్పిరి. గత ఈ సంవత్సర కార్యవర్గ సభ్యులు పుష్ప మాలలతో సత్కరింపబడిరి- గత, ఈ సంవత్సరపు సహాయ కార్యదర్శి శ్రీ పి- గాలిరెడ్డి నివేదికను చదివిరి- ప్రస్తుత ఉపాధ్యక్షుడు శ్రీ మరింంటి రఘురామా చార్యులు ఈ సంవత్సరపు కార్యక్రమమును గూర్చి చెప్పుచు 15 దినముల కొకసారి సాహిత్య సమావేశములేర్పాటు చేయగలమని పేరేపండితులనాహ్వానించి యుపన్యాసముల నిప్పింతుమనియు- మాక్ పార్లమెంటు మొదలగు చక్కని కార్యక్రమములను పెద్దల సహాయ సహకారములచే నొనర్చి సారస్వత సమితికి గతము కన్న మిన్నగా కీర్తిని గూర్తుదురని- పిమ్మట శ్రీ శిరోమణి కవ్వగంటుల లక్ష్మణ శాస్త్రి అసిస్టెంటు డైరెక్టరు సమాచార శాఖగారు సన్నయ్య, పోతనలను వారి రచనలలోని తీయదనమును చదువుశ్రమను చెప్పుచు సంస్కృత భాషనుకూడా నేర్వవలయునని చెప్పిరి. తరువాత ఆంధ్ర పితామహులను పద్మ విభూషణ శ్రీ శ్రీ మూడపాటి హనుమంతరావు పంతులుగారు శుభాకాంక్షల నందజేసిరి. పిమ్మట పాఠశాల మాజీ ప్రిన్సిపాలు ప్రస్తుతడిప్యూటి డి పి. ఐ - శ్రీ ఇల్లిందల సీతారామరావురావుగారు సమర్థులైన ఉపాధ్యాయుల సర్వతోముఖాలలో మీసారస్వత సమితి ఇతోధిక సారస్వతసేవ చేయాలనిరి. చాదర్‌ఘాట్ కాలేజి యాంధ్రోపన్యాసకులు శ్రీ వేటూరి ఆనందమూర్తి గారు కావ్యగాన మొనర్చిరి. అధ్యక్షులు సారస్వతసమితి ప్రతి సంవత్సరము జ్ఞానోత్సవము వార్షికోత్సవములకన్న వార్షికోత్సవములనే చేసిన ఈసంవత్సరము ఇన్ని సంవత్సరముల నుండి పనిచేయుచున్నదని తెలియనట్లు భాషా సేవత ద్వారా దేశసేవ చేయాలనిరి.

కటింగ్ పీసులనుకొని డబ్బు ఆదా చేయండి.

కోట్లు, ప్యాంట్లు అండ్ బుష్‌షర్టులకు

ఉలెన్ - సిల్కు - నూలుగుడ్డలు.

నవీన డిజైనులలో విస్తారమైన సరకు ఇప్పుడే వచ్చినది.

ఆర్. పి. వర్మ

పత్తర్‌గట్టి - హైద్రాబాద్ (ద)

(A. A) జూబిలీ పోస్టాఫీసుకు ఎదుట.

ఈ మాసములో విడుదల కానున్నది.

పూర్ణా పిక్చర్స్ చిత్రమంటే బాక్స్ ఆఫీస్ హిట్టా? స్త్రీలలో నిండిన ఈ చిత్రము పురుషులకు ఆకర్షణీయమైనది.

ఇంపైన సంగీతము, మనోహర నృత్యములు. వినోదములతో ప్రఖ్యాత నటవర్గము నటించిన మేటి చలన చిత్రము.

జోయ పిక్చర్స్

"బాలసన్యాసమ్మ కథ" [తెలుగు]

తా॥ జి. వరలక్ష్మి, కృష్ణకుమారి, సూర్యకాంతమ్, బాలసరస్వతి, జగ్గయ్య, చలమ్, రేలంగి, గుమ్మడి, కుటుంబరావు, ఛాయాదేవి, బేబిగిరిజ, తదితరులు

దర్శకత్వము - పి. సుబ్బారావు.

సంగీతము:- రాజేశ్వరరావు.

సికిందరాబాద్ హైద్రాబాద్ వరంగల్

నందు మా అభిమాన థియేటరులలో ఒకే పర్యాయము విడుదల అగుచున్నది.

(Cima.) పూర్ణా రిలీజ్.

నోటీసు

సెంట్రల్ రైల్వే

ప్రింటింగ్ ప్రెస్, పైకుల్లా, అండ్ సికింద్రాబాద్ వద్ద ఉన్న టువంటి రద్దు కాగితము మరియు పాత రికార్డులు కొనుటకు గాను కంట్రోలర్ ఆఫ్ స్టోర్సుచే పిలువబడి నటువంటి టెండరు ఇందు మూలముగా రద్దు చేయబడినది.

సికింద్రాబాద్.
22-9-1956.

త్వరలో విడుదల!

రాజ్‌కపూర్

"జాగ్‌తే రహో"

ఇది పట్టణంలో ఒక పలేటూరి మనిషికథ ఒక రాత్రి పెద్ద భవనంలో సమాజంలో గొప్పవారని చెప్పుకొనే కుటుంబంలో జరుగుతున్న మోసపుగాథ.

నటీనటులు:- రాజ్‌కపూర్, ప్రదీప్‌కుమార్, పహారీసన్యాల్, నెమో, మోతిలాల్, సుమిత్రాదేవి, స్మృతిబిస్వాస్, సుచలోన చటర్జీ.

రచన డైరెక్షన్:-

సోంభూమిత్ర అండ్ అమిల్ మైత్రా

సంగీతం:- సలిల్ చౌదరి

ఒకే పర్యాయము

దిల్‌షాద్ & ప్యారడైజ్

హైద్రాబాద్ సికింద్రాబాద్

Cima నవయుగ రిలీజ్

అమ్రకమునకు

శ్రీ భవానీ భట్టాచార్యచే ఇంగ్లీషులో వ్రాయబడిన "సోమెలీ హంగర్సు" అను నవల ననుసరించి తెలుగులో వ్రాయబడిన "ఆకలి" యను నవల కొలది ప్రతులు మాత్రమే యున్నవి. మంచి డిస్కౌంటు యివ్వబడును.

మేనేజరు

గోలకొండ పత్రిక

ది బ్యాంక్ ఆఫ్ బరోడా లిమిటెడ్.

(స్థాపితము: 1908)

అధికారమివ్వబడిన పెట్టుబడి...	రు. 2,40,00,000.
జారీ చేయబడి చందా చేయబడిన పెట్టుబడి	రు. 2,00,00,000.
తీలువబడి, చెల్లించబడిన పెట్టుబడి	రు. 1,00,00,000.
రిజర్వు నిధులు	రు. 1,28,00,000.

ప్రధాన కార్యాలయము:- బరోడా.

ఈ మధ్య తెరవబడిన బ్యాంక్ యొక్క బ్రాంచీలు:-
1. దార్-ఇస్-సలామ్, (తూర్పు ఆఫ్రికా)
2. సికింద్రాబాద్ (ద)

నిర్ణయించబడినట్టి నిబంధనలపై 12 మాసముల వరకు డిపాజిట్లు తీసుకోబడును.

నిబంధనలబట్టి, సేవింగ్స్ బ్యాంక్ అకౌంట్ పైన సంవత్సరము నకు 2% వడ్డీ ఇవ్వబడును.

అంగీకరించబడిన క్లయింటుల స్వదేశీ అండ్ విదేశీ వ్యాపారములు నిర్వహించబడును.

(స్టెర్లింగ్ అండ్ డాలర్ ప్రయాణీకుల చెక్కులు అమ్మబడును)

బి. వివేకానందం, మేనేజరు, హైద్రాబాద్. | ఎస్. ఎమ్. భోత్రి, అసిస్టంట్ మేనేజరు.

A.A.

ప్రజల కోరికపై 2వ వారమునకు పొడిగింపబడినది.

తగ్గింపు రేట్లలో సా॥ 2-30 గం. ప్రత్యేక మ్యాటినీలు

సోమవారము (24-9-56) నుండి గురువారము (27-9-56) వరకు.

విజయ పిక్చర్స్ వారి.

మిస్సమ్మ [తెలుగు]

తా॥ సావిత్రి, జమున, యస్. టి. రామారావు, రేలంగి.

అశోక్ టాకీస్ హైద్రాబాద్

Trupix

చేనేత చీరెలు, ఖాలీ ఖన్స్, బ్లౌజ్, పీసెస్, షర్టింగ్స్, స్యూటింగ్స్‌లలో మీ ఇష్టము వచ్చినవి వీరుకొనుటకు

దర్శించండి:

స్వదేశీ క్లాత్ స్టోర్స్

గౌలీగూడ, హైద్రాబాద్ (ద)

A. A.

Edited, Printed Published by N. Narotham Reddy M.A. at the Golkonda Publications Ltd, Hyderabad

గోలకొండ పత్రిక

చందా వివరములు

(ఆదివారపునంచికతో సహా)

	రు.అ.పై
సంవత్సర చందా ...	25-0-0
అర్ధసంవత్సర చందా ...	13-0-0
మూడుమాసాల చందా ...	6-12-0
విడి పత్రిక ఆదివారము ...	0-1-6

ఇతర దినములు 1 అణా

ప్రకటన రేట్లు

క్యాబినెట్ ప్రకటనలు:-
కాలమంగళం ఒక్కంటికి...రు.4/-

కాంట్రాక్టు ప్రకటనలు:-
101 అం॥ పైబడిన ... 2-0-0

కాంట్రాక్టు స్థలము ఒక సంవత్సరంలోగా వినియోగించుకొనవచ్చును.

లీగల్, కంపెనీ ప్రాస్పెక్టస్ రైల్వే సునిసిపల్ మరియు ప్రభుత్వ ప్రకటనలకు కాలం అంగుళం ఒక్కంటికి రు. 6/- చొ॥ చార్జి చేయబడును.

మొదటి పేజీకి 25% అదనము- మొదటి పేజీకనిపించు స్థలము 2అం॥ X 2 కాలములు.

ఇయర్ పేనెల్స్ (సైజు 2 X2అం)
ప్రకటన ఒకటికి

క్యాబినెట్ రు. 8/-

కాంట్రాక్టు
సం॥ కనీసము 25 ప్రకటనలు రు. 6/-

మేనేజరు
గోలకొండ పత్రిక
హైద్రాబాద్-(దక్కన్)

6వ సంయుక్త వారము

చెడు అబ్బకుంటే మంచి వున్నంత ఫలం. చెడు అరికట్టాలంటే ఈ చిత్రంలో చూడండి.

అనుపమ వారి

"ముద్దుబిడ్డ"

(తెలుగు)

దర్శకత్వం: తిలక్. సంగీతం: పెండ్యాల.

నటీనటులు: లక్ష్మీరాజ్యం, జమున, సూర్యకాంతం, నాగయ్య, జగ్గయ్య, సి. ఎస్. ఆర్, రమణారెడ్డి, కుటుంబరావు, మాస్టర్ వర్మ.

సాగర్ ప్యారడైజ్

హైద్రాబాద్. సికింద్రాబాద్.

నేడు 3 ఆటలు: 2-30, 6-0, 9-0 గం॥

రాజరాజేశ్వరి వరంగల్.

Cima. నవయుగ రిలీజ్.